




# విజయభాను









విశాఖపట్నం, శుక్రవారం 05-06-2020 VIJAYABHANU DAILY ✶ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 232 పేజీలు : 8 వెల : 1 రూపాయి


# తాగి వాహనాలు నడపొద్దు



- నిబంధనలను పాటించంటి
- లాక్‌డౌన్‌తో బతకడం కష్టమైంది
- పూర్తి పారదర్శకత, అవినీతికి తావు లేకుండా పథకాలు అమలు
- వాహనమిత్ర రెండో విడత కార్యక్రమంలో సీఎం జగన్

తాడేపల్లి: కరోనా లాక్‌డౌన్‌తో బతకడం కష్టమైంది. ఆటోలు, టాక్సీలు తిరగక ఆ కుటుంబాలు ఇబ్బంది పడ్డాయి. వారికి మేలు చేయడం కోసం నాలుగు నెలల ముందే వైఎస్సార్ వాహనమిత్ర రెండో విడత కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం తాడేపల్లిలో వైఎస్సార్ వాహనమిత్ర రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పలు జిల్లాల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లబ్ధిదారులతో సీఎం మాట్లాడారు. వైఎస్సార్ వాహనమిత్ర పథకానికి అర్హత ఉండి సాయం అందని వారు స్పందన యాప్‌లో నమోదు చేసుకోవాలని సీఎం వైఎస్ జగన్ సూచించారు. పూర్తి పారదర్శకత, అవినీతికి తావు లేకుండా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దని, నిబంధనలను పాటించాలని రాష్ట్రంలోని ఆటో, ట్యాక్సీ డ్రైవర్లందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ మాట ఇచ్చాను.. నిలబెట్టుకున్నాను ఆటో, టాక్సీ, క్యాబ్ సొంతంగా కొని బతుకుతున్న అన్నదమ్ములకు మంచి జరగాలని కోరుకుంటున్నాను. గత ఏడాది అక్టోబరు 4న చేయగా, ఈ ఏడాది జూన్ 4నే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. 2018 మే నెలలో ఏలూరులో పాదయాత్ర సందర్భంగా మాట ఇచ్చాను. ప్రతి జిల్లాలో ఆటో డ్రైవర్లు తమ సమస్యలు చెప్పుకున్నారు. ఫిట్‌నెస్ సర్టిఫికేట్(ఎఫ్‌సీ) కోసం ఒకేసారి దాదాపు రూ.10 వేల ఖర్చు చేయాల్సి రావడం, ఆ తరువాయి 2లో..



## వాహన మిత్ర లబ్ధిదారుల్లో విశాఖ నెం.1





విశాఖపట్నం : బ్రతకడం కోసం ఉద్యోగాలు లేక అవస్థలు పడుతూ బతుకుబండిని ఈడ్చుతున్న ఆటో, టాక్సీ, మాక్సీ డ్రైవర్లు పడుతున్న కష్టాలను తన పాదయాత్రలో గుర్తించానని వారికి ఆర్థికంగా భరోసా కల్పించేందుకు వై ఎస్ ఆర్ వాహన మిత్ర పథకాన్ని ప్రవేశ పెట్టి, సంవత్సరానికి 10వేల ఆర్థిక చేయూత ను అందించడం జరుగుతున్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు.

గురువారం క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైయస్సార్ వాహన మిత్ర రెండవ విడత కార్యక్రమాన్ని ఆన్లైన్ ద్వారా సి ఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ కరోనా నేపథ్యంలో లాక్ డౌన్ వలన ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నవాహనదారులకు నాలుగు నెలలముందుగానేఆర్థికచేయూత అందిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ ముఖ్యమంత్రితో మాట్లాడుతూ రెండు నెలలు గా లాక్ డౌన్ కారణంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆటో, టాక్సీ, మాక్సి డ్రైవర్లకు నాలుగు నెలలు ముందుగా పది వేల ఆర్థిక సహాయం అందచేస్తున్నదుకు వారి తరఫున ధన్య వాదాలు తెలియజేస్తున్నానన్నారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తరువాయి 2లో..

## వ్యూహాత్మక సంబంధాలపై ఆస్ట్రేలియా ప్రధానితో మోదీ భేటీ

ఢిల్లీ : కోవిడ్-19 నేపథ్యంలో తలెత్తిన సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకుని ఆస్ట్రేలియా-భారత్‌ల మధ్య వ్యూహాత్మక సంబంధాలను మరింత ముందుకు తీసుకువెళ్లాల్సిన మంచి సమయం ఇదేనని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఆస్ట్రేలియా ప్రధాని స్కాట్ మెరిసన్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ సమావేశం నిర్వహించారు. ద్వైపాక్షిక, వ్యూహాత్మక సంబంధాలపై ఇరు దేశాల ప్రధానులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తొలిసారి ద్వైపాక్షిక చర్చలు జరుపుతున్నారు. రవాణా కోసం సైనిక స్థావరాలను ఉపయోగించుకునేందుకు ఒప్పందం చేసుకునే అవకాశాన్ని పరిశీలించారు. వాణిజ్య, తరువాయి 2లో..



## కృష్ణా జలాల వివాదం : రెండు రాష్ట్రాల ఆమోదం

### శ్రీశైలం విద్యుత్‌లో 50-50 శాతం వాటా

హైదరాబాద్ : కృష్ణా వరద జలాల వినియోగంపై ఇరు రాష్ట్రాల వాదనలు కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని బోర్డు ఛైర్మన్ పరమేశం తెలిపారు. కృష్ణా జలాల వివాదాలపై చర్చించేందుకు కృష్ణా బోర్డు గురువారం జలసౌధలో నిర్వహించిన భేటీ ముగిసింది. ఇరు రాష్ట్రాలు లేవనెత్తుతున్న కొత్త ప్రాజెక్టుల డీపీఆర్ అంశంతో పాటు, టెలిమెట్రీల వ్యవస్థ ఏర్పాటు, ఈ ఏడాదిలో నీటి పంపిణీ, మళ్లింపు జలాల వాటా తదితర అంశాలపై బోర్డు సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. భేటీ అనంతరం తరువాయి 4లో..



# ఆరోగ్యం పేదల హక్కు

- రూ.16వేల కోట్లతో నాడు-నేడు పనులు
- వైద్యారోగ్య శాఖామంత్రి ఆళ్ల నాని


విజయనగరం : పేదలందరికీ ఆరోగ్యాన్ని అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ధ్యేయమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, వైద్యారోగ్యశాఖామంత్రి ఆళ్ల నాని అన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా సుమారు రూ.16వేల కోట్ల ఖర్చుతో వైద్యారోగ్యరంగంలో మౌళిక సదుపాయాల కల్పనకోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. విజయనగరంలో ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ వైద్య కళాశాల కోసం, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి, రవాణాశాఖామంత్రి ధర్మాన కృష్ణదాస్ తో కలిసి గురువారం స్థల పరిశీలన చేశారు. జిల్లా కేంద్రాసుపత్రి ఆవరణలో వైద్యకళాశాలకు ప్రతిపాదించిన 30 ఎకరాల స్థలాన్ని ముందుగా సందర్శించారు. వైద్యవిధానపరిషత్ ఇంజనీరింగ్ కార్యాలయ భవనంపైకి ఎక్కి స్థలాన్నిచూశారు. దీనికి సంబంధించిన మ్యాప్ లను కార్యాలయంలో పరిశీలించారు. అధికారులతో చర్చించి వివరాలను తెలుసుకున్నారు. మరో ప్రత్యామ్నాయంగా ఎయు క్యాంపస్ స్థలాన్ని సైతం పరిశీలించారు. అధికారులకు సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి ఆళ్ల నాని మీడియాతో మాట్లాడారు. ఆరోగ్యం పేదల హక్కు అని, ఆరోగ్య కల్పనకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని చెప్పారు. ప్రజలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలన్న బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుందని, అందులో భాగంగానే వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ సంస్కరణలను చేపట్టామని తెలిపారు. ప్రస్తుతం ధనికులకు మాత్రమే అందుబాటులో ఉండే కార్పొరేట్ వైద్యాన్ని పేదలు కూడా పొందాలన్నది తమ లక్ష్యమన్నారు. ప్రజలను సంపూర్ణ ఆరోగ్యవంతులను చేయడానికి, గిరిజనులు, పేదలు ఎక్కువగా నివాసం ఉంటున్న మారుమూల ప్రాంతాల్లో సైతం సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ప్రస్తుతం రాష్ట్రంలో మరో 16 బోధనాసుపత్రులను ఏర్పాటు చేయనున్నామని, తరువాయి 2లో..








## ఎయిమ్స్‌లో 19 డాక్టర్లతో సహా 480 మంది సిబ్బందికి కరోనా



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న ప్రతిష్ఠాత్మక వైద్య విజ్ఞాన సంస్థ ఎయిమ్స్‌లో ఇప్పటివరకు 480 మంది కరోనా పాటివ్‌లుగా తేలారు. ఇందులో 19 మంది డాక్టర్లు ఉండగా, 38 నర్సులు, 14 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 74 మంది భద్రతా సిబ్బంది, 75 మంది అటెండెంట్లు, 54 మంది శానిటేషన్ సిబ్బంది ఉన్నారు. 19 డాక్టర్లలో ఇద్దరు ప్రొఫెసర్లు ఉంగా, మిగిలినవారు రెసిడెంట్ డాక్టర్లు. కరోనాతో ఈ అత్యున్నత దవాఖానలో ఇప్పటి వరకు ఐదుగురు మరణించారు. ఇందులో ముగ్గురు వైద్య సిబ్బంది ఉండగా, మరొకరు హాస్పిటల్ శానిటేషన్ సిబ్బందికి ఇన్‌చార్జి ఉన్నారు. హాస్పిటల్‌లో తరువాయి 2లో..

## సీఎం సహాయనిధికి పెద్ద ఎత్తున విరాళాలు

అమరావతి : కోవిడ్ - 19 నివారణలో భాగంగా సహాయచర్యల కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి పెద్ద ఎత్తున విరాళాలు సమకూరుతున్నాయి. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో కలిసి లక్షా 10వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. కాగా వనిత వెంట కొవ్వూరు నియోజకవర్గ సహకార సంఘాలు, నీటి సంఘాలు, అంగన్‌వాడికి చెందిన మహిళలు, అభిమానులు ఉన్నారు.

తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి తన నియోజకవర్గ నాయకులు, అభిమానులతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలిసి రూ. 25 లక్షలు విరాళం తరువాయి 4లో..

# కొత్తమల్లంపేటలో వైద్య శిబిరం ఏర్పాటు



గొలుగొండ : గొలుగొండ మండలం కొత్తమల్లంపేటలో వస్తున్న వైరల్ జ్వరాలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని ఎంపిడిఒకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దీనిపై స్పందించిన గొలుగొండ వైద్యాధికారి ధనలక్ష్మి వైద్య శిబిరం ఏర్పాటు చేసి, టెస్టులు చేయడం జరిగింది. వెంటనే స్పందించి వైద్యశిభిరం ఏర్పాటు చేసిన అధికారులకు, వైద్య సిబ్బందికి సిపిఎం పార్టీ సభ్యులు నెల్లూరి చిరంజీవి కృతజ్ఞతలు తెలిపారు.

# పేదలకు, వలస కూలీలకు భోజనం పంపిణీ



భీమునిపట్నం: తగరపువలస వాస్తవ్యులు స్వర్గీయ కొప్పల జగదాంబ సత్యన్నారాయణ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు కొప్పల రమేష్ కోడలు ప్రభావతి 200 మంది పేదవారికి, వలస కూలీలకు భోజనము ఏర్పాటు చేశారు. ఈ భోజనాలు కొప్పల రమేష్ కుమార్తె చేతులు మీదుగా పేదవారికి, వలస కూలీలకు అందజేశారు.

ఈ సందర్భంగా కొప్పల రమేష్ మాట్లాడుతూ ఎవరి ఇంట్లోనైనా శుభకార్యాలైన, ఇలాంటి కార్యాలైనజరిగినట్లయిన ఇలా పేదలకు భోజనాలు ఏర్పాటు చేస్తే వారు చాలా ఆనందం పొందుతారని చెప్పారు. వుయ్ కేర్ యు సంస్థ ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి ప్రతీవారు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొప్పల రమేష్, కొప్పల కృష్ణ , శంకర్ , వుయ్ కేర్ యు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పర్వతను సన్మానించిన పదిలం మిత్ర బృందం



అన్నవరం : తూ.గో.జిల్లా శంఖవరం మండలం ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్ ఇటీవల కరోనా వైరస్ నివారణలో భాగంగా తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా రాత్రనక,పగలనక కరోనా వైరస్ పై ప్రజలకు అవగాహన కల్పించినందుకు గ్రామీణ వైద్యులు అందరి తరపున ఆర్ఎంపి వైద్యుడు పదిలం.బెన్నబాబు తన మిత్రులతో కలసి ఎమ్మెల్యే పర్వత ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్ఎంపి వైద్యుడు బెన్నబాబు మాట్లాడుతూ త్వరలో ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి ప్రారంభించబోయే విలేజ్ క్లినిక్ లలో ఆర్ఎంపి, పిఎంపిలకు అవకాశం కల్పించ వలసినదిగా ఎమ్మెల్యే పర్వతను కోరామని, అందుకు ఆయన సానుకూలముగా స్పందిచి ఆర్ఎంపి లకు విలేజ్ క్లినిక్ లలో అవకాశం కల్పించే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లతానని అన్నారని,అదే విధంగా రానున్న కాలంలో వాతారరణం మార్పు వలన కరోనా వైరస్ విజృంభిస్తుంది కావున గ్రామీణ ప్రాంతాలలో ఉండే ఆర్ఎంపి వైద్యులు పరిమితికి మించి వైద్యము చేయరాదని,కోవిడ్ లక్షణాలు ఉన్న కేసులను దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి పంపించవలసినదిగా తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో యడ్ల.సత్యనారాయణ (వైయస్),షేక్ ఆషిక్, ఆంఁడ్ర ప్రసాద్ పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ



గాజువాక : 76వ వార్డ్ లో %హ=జ్ూ% సీనియర్ నాయకులు మంత్రి శంకర నారాయణ సొంత నిధులు తో వార్డ్ లో గల ఆటో కార్మికులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు.గురువారం నిర్వహించిన ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులు గా వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి దేవన్ రెడ్డి, రాష్ట్ర వైకాపా నాయకులు మంత్రి రాజశేఖర్ హాజరు అయ్యారు.దేవన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి శంకర నారాయణ గత ఏడాది కాలం గా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏన్నో సేవలు అందించారన్నారు. కరోనా" వచ్చి 75 రోజులు అయింది అప్పటినుంచి వార్డులో ప్రజలకు మాస్క్ లు,ఇంటింటికీ కూరగాయలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ మంత్రి శంకర నారాయణ గారు సేవే పరమావధిగా భావించి ఉద్యోగాన్ని కూడా వదులుకొని ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఏన్నో సేవలు అందించారన్నారు. మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ వైకాపా నాయకులు రంభా నారాయణ మూర్తి ,చెల్లు బోయిన నాయుడు, సిక్కా సత్యన్నారాయణ, దాకారపు శ్రీను,సంపంగి అప్పలరాజు, తాతా బ్బయి, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# ఆక్రమణలు తొలగింపు



భీమునిపట్నం : స్థానిక కృష్ణా కోలని కుమ్మరి పాలెం లో ఉన్న ప్రభుత్వ భూమి లో ఆక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను గురు వారం భీమిలి ఆర్ ఐ రామకృష్ణ సర్వేవెర్ లు జెసిబిలని తీసు కొని వచ్చి వాటిని తొలగించారు.

ఇకమీదట ఎవరైనా ప్రభుత్వ భూమిలో ఏదైనా నిర్మిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# మత్స్యకారులకు

## రా మెటీరియల్ పంపిణీ చేసిన దివీస్ కంపెనీ



భీమునిపట్నం : భీమిలి మండలం అన్నవరం పంచాయతీ లో ఉన్న మత్స్య కారుల వేట కి ఉపయోగ పడే వలలు పరికరాలు దివీస్ కర్మాగారం వాళ్ళు అన్నవరం గ్రామ పంచాయతీ లో ఉన్న మత్స్య కారులకు ఇరవై వేలు విలువచేసే మెటీరియల్ ని గురువారం దివీస్ కర్మాగారం ప్రతినిధి ఈ.ఎస్.నాగ రాజు అందజేశారు.

# మానవత్వానికి ప్రతీక కలెక్టర్



శ్రీకాకుళం : పొందూరు మండలం కనిమెట్ట గ్రామానికి చెందిన కిరణ్ తనకు వీల్ ఛైర్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ కు వినతి పత్రాన్ని ఆన్ లైన్ లో సమర్పించారు. జిల్లా కలెక్టర్ నివాస్ విచారణ చేసి వీల్ ఛైర్ కు అర్హత ఉన్నట్లు తెలుసు కున్నారు. వెంటనే వీల్ ఛైర్ మంజూరు చేసి లాక్ డౌన్ కారణంగా కిరణ్ ఇంటి వద్దనే అప్పగించాలని విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు కె. జీవన్ బాబును ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలు మేరకు జీవన్ బాబు గురువారం కనిమెట్ట వెళ్లి కిరణ్ కు ఇంటివద్దనే వీల్ ఛైర్ అందజేశారు. ఇంటి వద్దకు వచ్చి వీల్ ఛైర్ అందించడం పట్ల కిరణ్ సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ నివాస్ మానవత్వానికి ప్రతీక అని అన్నారు.

# లబ్ధిదారులకు సమయానికి టిహెచ్ఆర్ అందజేయాలి

## ఐసిడిఎస్ అర్బన్ -1 సీడీపీవో కనకదుర్గ



కంచరపాలెం : అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ , బాలింతలు , చిన్నారులకు అందిస్తున్న టి.హెచ్ .ఆర్ సమయానికి లబ్ది దారులకు అందజేయాలని ఐ .సి.డి.ఎస్ అర్బన్ -1 సి.డి.పి.ఓ కనక దుర్గ పెర్కొన్నారు. ఈమేరకు జీవీఎంసీ 53 వ వార్డు పరిధి జాకీర్ హుస్సేన్ నగర్ వద్ద నున్న అంగన్వాడీ కేంద్రాన్ని గురువారం ఉదయం ఆమే సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాల్లో లబ్ది దారులకు అందజేస్తున్న టి.హెచ్.ఆర్ ( టేక్ హోం రేషన్ ) సరకులు శక్రమంగా అందిస్తున్నారా లేద అన్న విషయాన్ని నేరుగా లబ్ది దారుల ఇళ్ళ వద్దకి వెళ్ళి అడిగి తెలుసుకున్నారు. సందర్శన లో బాగంగా అంగన్వాడీ కేంద్రాల్లో రికార్డులు పరిశీలించారు. కార్య క్రమంలో సెక్టార్ సూపర్ వైజర్ లు మానస, రాజేశ్వరి పాల్గొన్నారు.

## భారీవర్షంతో ఊపిరిపీల్చుకున్న రైతన్నలు

అరకులోయ : మండలంలోని గన్నెల. లోతేరు పంచాయితీ పరిసర ప్రాంతంలో భారీ వర్షం పడడంతో ఆయ్యా పరిసర ప్రాంత రైతన్నలు ఊపిరి పీల్చుకున్నారు అంతేకాకుండా రైతులకు వరి నారు తయారు చేయడం కోసం ఎంతగానో ఈ వర్షం ఉపయోగపడుతుందని రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు రైతులకు పచ్చిమిర్చి వేయటానికి ఈ వర్షం ఎంతగానో ఉపయోగపడిందని రైతులు తెలిపారు. ఈ సంవత్సరం మండలం లోని ఆయా పంచాయతీ పరిధిలో గల రైతన్నలు మొక్కజొన్న తో సహా అన్ని పంటలు పండించడానికి మండలం లోని రైతన్నలు ఆసక్తి చూపుతున్నారు

మొదటి పేజీ తరువాయి

# తాగి వాహనాలు నడపొద్దు

తర్వాత రోజుకు రూ.50 ఫైన్ ఎలా కడతారని ఆలోచించి, ఏలూరు సభలో మాట ఇచ్చాను. అధికారంలోకి వచ్చాక అమలు చేశాను. ఈసారి మళ్లీ మీ తమ్ముడిగా, అన్నగా సహాయం చేస్తున్నాను.

**ఈ నెలలోనే నేతన్న నేస్తం..**

గత ఏడాది దాదాపు రూ.236 కోట్లు ఖర్చు చేయగా, ఈ అన్నదమ్ముల కోసం ఈ ఏడాది రూ.262 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నాం. అన్ని వర్గాలకు సేవలందించే విధంగా క్యాలెండర్ ప్రకటించాం. ఇవాళ ఈ కార్యక్రమం కాగా, 10న నాయీ బ్రాహ్మణులు, రజకులు, టైలర్లకు సహాయం. ఆ తర్వాత 17న నేతన్న నేస్తం. 24న కాపు నేస్తం. 29న ఎంఎస్ఎంఈలకు రెండో విడత లబ్ధి ఉంటుంది. పేదలకు న్యాయం చేస్తేనే రాష్ట్రం, దేశానికి చాలా మంచిది. ఇప్పుడు లబ్ధి పొందుతున్న వారిలో కూడా అన్ని వర్గాల వారు ఉన్నారు.

**పూర్తి పారదర్శకతతో ఈ పథకం అమలు**

ఎక్కడైనా ఎవరికైనా అర్హత ఉండి రాకపోతే ఆందోళన చెందవద్దు. నాకు ఓటు వేయకపోయినా సరే, అర్హులైతే చాలు పథకం వర్తింప చేయాలి. కాబట్టి ఎక్కడైనా, ఎవరైనా మిగిలిపోతే.. వార్డు, గ్రామ సచివాలయానికి వెళ్లి, పథకం అర్హతల గురించి తెలుసుకోండి. అర్హులైతే దరఖాస్తు చేసుకోండి. వచ్చే నెల 4న సహాయం చేస్తాం. లేకపోతే స్పందన వెబ్సైట్లో రిజిస్టర్ చేసుకోండి. ఎంక్వైరీ చేసి వచ్చే నెల 4న ఇస్తాం. పూర్తి పారదర్శకత, అవినీతికి తావు లేకుండా పథకం అమలు చేస్తాం. ఈ మొత్తాన్ని వాహనం ఇన్సూరెన్సు, ఎఫ్సీ కోసం ఖర్చు చేయండి. ఎందుకంటే ప్రయాణికులు మిమ్మల్ని నమ్మి వాహనం ఎక్కుతారు అంటూ సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు.

# వాహన మిత్ర లబ్ది దారుల్లో విశాఖ నెం. 1

చేపడుతున్న వైయస్సార్ వాహన మిత్ర పథకం లో భాగంగా రాష్ట్రం లోనే విశాఖ జిల్లా లో అధిక సంఖ్య లో ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ ఓనర్ కం డ్రైవర్లు లబ్ధి పొందుతున్నారన్నారు. రెండవ విడత 10 వేల రూపాయల ఆర్థిక సహాయం లో భాగంగా ఈ సంవత్సరం 4697 మంది లబ్ధి దారులు అదనంగా చేరారని,గ్రామ, వార్డు సెక్రటేరియట్లలో అర్హుల జాబితాను ప్రదర్శించటం జరిగిందని, పారదర్శకంగా సోషల్ ఆడిట్ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 36,429 మంది లబ్ధిదారులు ముఖ్య మంత్రి గారు అందించే రూ 36.42 కోట్లఆర్థిక సహాయాన్ని పొందనున్నారని తెలిపారు.

విశాఖ నగరానికి చెందిన ఆటో డ్రైవర్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ 1993 సం నుండి ఆటో డ్రైవర్ గా పని చేస్తున్నానన్నారు. 2016 సంవత్సరంలో మీ నాన్నగారు లాగానే మీరూ పాదయాత్ర చేస్తూ మాలాంటి పేద వాళ్ళ కష్టాలను వింటూ, కళ్లారా చూస్తూ నేను విన్నాను-నేను ఉన్నాను అంటూ మా ఆటో డ్రైవర్లకు వై ఎస్ ఆర్ వాహన మిత్ర పథకం ఏర్పాటు చేసి ఆర్థిక సహాయం అంద చేస్తున్నం దుకు ఎంతో కృతజ్ఞతలు తెలియజేసుకుంటు న్నానన్నారు. వీటితో బండి ఫిట్నెస్, రిపేర్లు, ఇన్సూరెన్స్ చేసుకొనే అవకాశం కల్పించారన్నారు. గత ప్రభుత్వం చలనా రూపంలో మా దగ్గర డబ్బులు వసూలు చేసుకున్నాయని , ఎటువంటి సహాయం చేయలేదని ,మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కష్టాలు అన్నీ దూరంగా వెళ్లిపోయి గుండెల మీద చెయ్యి వేసుకుని ధైర్యంగా నిద్రపోతున్నా మన్నారు. పేద వాళ్ల పిల్లలు చదువుకునేందుకు ఇంగ్లీష్ మీడియం పెట్టారన్నారు. నాకు ముగ్గురు ఆడ పిల్లలని, పెద్దపాప తెలుగు మీడియంలో చదివిందని, రెండవ పాప మీ నాన్నగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఫీజు రీయింబర్స్మెంట్ ద్వారా బీటెక్ చదివించానన్నారు. మూడవ పాప మీరు అందిస్తున్న 27 వేల ఫీజు రీయింబర్స్మెంట్ ద్వారా ఎమ్మెస్సీ చదువుతున్న దని ,20వేల వసతి దీవెన డబ్బులు కూడా వచ్చాయని, మాలాంటి నిరుపేద ఆటోడ్రైవర్ కుటుంబాల పిల్లలు ఇంత పెద్ద చదువులు చదువుతున్నారంటే అంతా మీరు అందిస్తున్న సహాయ సహకారాలేనన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలను అందించడంతో పాటు ఇళ్లను కూడా కట్టి ఇస్తామని మీరు చెప్పున్నందుకు మాకు ఎంతో సంతోషంగా ఉందని , మీరు మా అందరి బాగు కొరకు నవరత్నాలు అందిస్తున్నారనీ,అవి మా దృష్టి లో కోహినూర్ వజ్రాలని ,మీరు చిరస్థాయి గా మా గుండెల్లో ఉంటారని ,ఓటు హక్కు తో మిమ్మల్ని గెలిపించడం మా బాధ్యత గా తీసుకొంటూ ఆ విధంగా రుణం తీర్చుకొంటా మన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆటో, టాక్సీ, మ్యాక్సీ ఓనర్ కమ్ డ్రైవర్ లకు చెక్కులను పంపిణీ చేశారు.

వీడియో కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు, వీఎంఆర్డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు, శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ, తిప్పలనాగిరెడ్డి, అదీప్ రాజ్, డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ , డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ జిసి రాజారత్నం, తదితరులు హాజరయ్యారు.

# ఆరోగ్యం పేదల హక్కు

దీనికి అనుబంధంగా నర్సింగ్ కళాశాలలను కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. స్థలం సిద్ధమైన వెంటనే వీలైనంత త్వరగా వైద్యకళా శాలల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని, దీనికోసం ఆగస్టులో టెండర్లు ఖరారు చేస్తామని మంత్రి నాని వెల్లడించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎం.హరి జవహర్లాల్, ఎస్పి బి.రాజకుమారి, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్ఏలు కోలగట్ల వీరభద్రస్వామి, బడ్డుకొండ అప్పనాయుడు, బొత్స అప్పలనరసయ్య, అలజంగి జోగారావు, శంబంగి వెంకట చినప్పలనాయుడు, జాయింట్ కలెక్టర్లు డాక్టర్ జి.సి.కిశోర్కుమార్, డాక్టర్ మహేష్కుమార్ రవిరాల, అసిస్టెంట్ కలెక్టర్ కె.సింహాచలం, ఆర్డిఓ కె.హేమలత, డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ ఎస్వి రమణకుమారి, డిసిహెచ్ఎస్ డాక్టర్ జి.నాగభూషణరావు, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రియాంక, కేంద్రాసుపత్రి సూపరింటిండెంట్ సీతారామరాజు, ఎపి రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు కేసలి అప్పారావు, ఆర్ అండ్బి ఎస్ఇ వికె విజయశ్రీ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# వ్యూహాత్మక సంబంధాలపై ఆస్ట్రేలియా ప్రధానితో మోదీ భేటీ

రక్షణరంగాల్లో ఇరుదేశాల మధ్య సహకారాన్ని మరింత విస్తరించడంపైన చర్చించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లా డుతూ... ఆస్ట్రేలియాతో భారత్కు స్నేహపూర్వక సంబంధాలున్నాయన్నారు. ఈ ద్వైపాక్షిక సంబంధాన్ని వ్యూహాత్మక భాగస్వా మ్యంగా మలుచుకుందామని పిలుపునిచ్చారు. కరోనా మహమ్మారి సంక్షోభం నుంచి ఆర్థిక వ్యవస్థ త్వరగా బయటపడాలని ఆకాక్షించారు. ఈసంక్షోభ సమయాన్ని అవకాశంగా మలుచు కుందామన్నారు. భారత్, ఆస్ట్రేలియా పరస్పరం సహకారంతో ఎదుగుతాయన్నారు. మహమ్మారి వల్ల తలెత్తిన ఆర్థిక, సామాజిక దుష్ప్రభావాలను అధిగమించడానికి ప్రధాని సమన్వయ సహకార విధానానికి పిలుపు నిచ్చారు. ఆస్ట్రేలియాతో సంబంధాలను బలోపేతం చేయడానికి భారతదేశం కట్టుబడి ఉందన్నారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు బలపడేందుకు, మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు ఇదే మంచి అవకాశమన్నారు. ఇది రెండు దేశాలకు మాత్రమే కాకుండా ఇండో-పసిఫిక్ ప్రాంతం మొత్తానికి అదేవిధంగా ప్రపంచానికి కూడా ముఖ్యమైన దన్నారు. ఈ సంక్షోభ సమయాన్ని భారత్ అవకాశంగా మలుచుకునేందుకు నిశ్చ యించుకుందన్నారు. అన్ని రంగాల్లో దశలవారీగా సంస్కరణలకు తెరతీసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఫలితాలను మనం త్వరలోనే చూడొచ్చని ప్రధాని పేర్కొన్నారు.

ఆస్ట్రేలియా ప్రధానిని భారత్ సందర్శనకు రావాల్సిందిగా ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఆహ్వానించారు. ప్రస్తుత పరిస్థితులు మెరుగుపడిన తర్వాత కుటుంబ సమేతంగా భారత్ సందర్శనకు విచ్చే తమ ఆతిథ్యాన్ని స్వీకరించాల్సిందిగా కోరారు. ఇరు దేశాల ప్రధానులు గడిచిన ఏప్రిల్ 6వ తేదీన మొదటిసారిగా టెలిఫోన్లో సంభాషించు కున్నారు. నేడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమయ్యారు.

# ఎయిమ్స్లో 19 డాక్ట సహా 480 మంది సిబ్బందికి కరోనా

విధులు నిర్వహిస్తున్న పోలీసుల్లో కొందరికి కరోనా పాజిటివ్ వచ్చింది. దీంతో వారిని క్వారంటైన్కు తరలించారు. కరోనా వైరస్తో హాస్పిటల్లో మార్చి నెలలో ఔట్పేషెంట్ విభాగాన్ని మూసివేశారు. ఇలా ఔట్పేషెంట్ విభాగాన్ని మూసివేయడం దవాఖాన చరిత్రలో ఇదే మొదటిసారి. ఢిల్లీలో కరోనా కేసులు పెరుగుతుండటంతో ట్రౌమాకేర్ సెంటర్ను కరోనా ప్రత్యేక వార్డుగా మార్చారు. డాక్టర్లు, నర్సులకు కరోనా పాజిటివ్ రావడంతో రాజధాని నగరంలోని హిందూరావు హాస్పిటల్, బాబు జగ్జీవన్రామ్ మెమోరియల్ హాస్పిటల్, ఢిల్లీ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ను ఏప్రిల్ నెలలో సీజ్ చేశారు.

ఇలా కరోనా బారినపడుతున్న వైద్యసిబ్బంది సంఖ్య క్రమంగా పెరుగుతుండటంతో డాక్టర్లు, నర్సులతోపాటు వైరద్యసిబ్బంది ఆందోళనకు గురవుతున్నారు.

# సీజనల్ వ్యాధుల సంక్రమణపై ప్రజలను జాగరూకత చేయండి

## జివియంసి కమిషనర్ డా.జి.సృజన



విశాఖపట్నం : నైబుతి ఋతుపవనాల ఆగమనం చురుగ్గా ఉండడం చేత వాతావరణంలో మార్పులు ఏర్పడ్డాయని, దీనివలన రాబోయే రోజుల్లో వర్షాలు అధికంగా పడే అవకాశాలున్నందున నీరు గుంటలలో నిల్వ ఉండే అవకాశం ఉందన్నారు. దీనివలన మలేరియా, డెంగీ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం వుందని ప్రస్తుతం ఒక వైపు కరోనా వైరస్

వంటి వ్యాధులు ప్రబలితే నగరంలో అనారోగ్య పరిస్థితులు ఏర్పడతాయన్నారు. గావున, కార్పోరేషన్ పారిశుధ్యం మలేరియా విభాగంలోని పనిచేసే ప్రతీ అధికారి, సిబ్బంది మరింత అప్రమత్తతతో పని చేయాలన్నారు.

అన్ని విభాగాల వార్డు కార్యదర్శులకు, ఆయా వార్డు సచివాలయ పరిధిలో 100 ఇండ్లు చొప్పున గృహాలు ఒక్కక్క కార్యదర్శికి కేటాయించి నిరంతరం ఆ గృహాలను సందర్శిచి ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి గృహాన్ని సందర్శిచిన తరువాత ప్రత్యేక యాప్ లో వవరాలు నమోదుచేసి, గృహముల వద్ద స్టిక్కర్ అంటించాల న్నారు. అన్ని విభాగాల కార్యదర్శులకు, ఆశా కార్యకర్తలకు, ఎ.ఎన్.ఎం.లకు జోనల్ స్థాయిలో శిక్షణ అందించాలన్నారు. నగర పరిధిలో అన్ని వార్డులలో గల ప్రజలకు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేయడం, ర్యాలీల ద్వారా, ఆటో మైక్ ద్వారా ఈ వ్యాదులపై అవగాహన విస్తృతపరచాలన్నారు. ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేసి నీటి నిల్వలను తొలగించడానికి తగు చర్యలు చేపట్టాల న్నారు. మాట వినని యజమానులపై ఆరోగ్య చట్టం క్రింద చేపట్టి జరిమానాలు విధించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు, కార్యాలయములకు, విద్యాలయాలకు, ఇతర వ్యాపార సంస్థలకు నోటీసులు జారీ చేసి నీటి నిల్వలు లేకుండా అపరిశుభ్ర పరిస్థితులు విధించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు, కార్యాలయములకు, విద్యాలయాలకు, ఇతర వ్యాపార సంస్థలకు నోటీసులు జారీ చేసి నీటి నిల్వలు లేకుండా అపరిశుభ్ర పరిస్థితులు ఏర్పడకుండా పరిసరాలు శుభ్రముగా ఉండేటట్లు చూడాలని సూచించారు. మురికివాడలపై తగు దృష్టి సారించి, ఇదివరకు గుర్తించిన హాట్ స్పాట్లపై తగు శ్రద్ధ చూపాలన్నారు. వార్డు స్థాయి ప్రత్యేక అధికారులు, ఆయా వార్డులలో ప్రతీ రోజు మలేరియా సిబ్బందితో సందర్శించి, ప్రజలు, మంచి నీటిని ఎక్కువ రోజులు నిల్వ ఉంచితే మలేరియా, డెంగూవంటి దోమలు పెరిగే అవకాశం ఉంటుందని గావున, ప్రజలు తగు శుభ్రత పాటించి, వారంలో ఆదివారంనాడు పూర్తిగా డ్రైడే గా పాటించాలని తెల్పాలన్నారు. చెత్తలను కాలువలో వేయకుండా పారిశుధ్య కార్మికుడికి తడి, పొడి చెత్తలు వేరుచేసి చెత్తను అందించేటట్లు ప్రజలకు హితవుపలకాలన్నారు. కల్వర్టు ఫాగింగ్, సాయంత్రం వేళ ఫాగింగ్, కాలువలో మందు పిచికారి వంటివి నిరంతరం మలేరియా ఇన్స్పెక్టరు చేపట్టాలన్నారు. ప్రజలనుండి ఎటువంటి పిర్యాదులు వచ్చినాసరే విధుల్లో నిర్లిప్తత కనపరచినాసరే తగు క్రమశిక్షణా చర్యలు చేపడతామని సిబ్బందిని హెచ్చరించారు.


ఈ సమావేశములో అదనపు కమిషనర్ డా. వి. సన్యాసిరావు, సి.యం.ఒ. హెచ్. డా. కే.ఎస్.ఎల్.జి. శాస్త్రి, బయాలజిస్ట్ పైడిరాజు, అందరు జోనల్ కమీషనర్లు, ఎ.ఎం.ఒ. హెచ్.లు . శానిటరీ సూపర్ వైజర్లు, మలేరియా ఇన్ స్పెక్టర్లు, ఐ.ఇ.సి, సి.ఒ. సి. ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 46వ వార్డులో బాబుజగజ్జీవన్‌రావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కె.కె.రాజు



అక్కయ్యపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 46వార్డు కైలాసపురం,కస్తూరి నగర్ వార్డు సచివాలయంలో ప్రగతి భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 46వార్డు ఆటో డ్రైవర్లకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఈ సందర్బంగా అంబేద్కర్ మరియు శ్రీ బాబు జగత్ జీవనరావు విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు కె.కె రాజు మాట్లాడుతూ లాక్ డౌన్ కారణంగా ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు ప్రగతి ఫౌండేషన్ అండగా ఉండటం చాలా అభినందనియమని చెప్పారు.

ఈ కార్యక్రమంలో 46వార్డు అభ్యర్థి కటుమూరి సతీష్, మాజీ కార్పొరేటర్ సేనాపతి అప్పారావు,ె ఽ.చిన్నా,ఎం.వి.రమణ,యన్. కృష్ణ. కె.ఈశ్వరావు, బి.అప్పారావు, కె.లావణ్య, సుకుమార్, కనకరాజు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



హిమాలయ పాద ప్రాంతమైన హృషీకేశ్ లో పరమపవిత్రమైన చాతుర్మాస్య దీక్షలు చేపట్టినందుకు తపోభూమికి పయనమైన విశాఖ శ్రీ శారద పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి వారికి విశాఖ విమానాశ్రయంలో కలసి స్వామి వారి ఆశీస్సులు అందుకొని వీడ్కోలు పలుకుతున్న డాక్టర్ బొగ్గు శ్రీను, స్వామి వారి శిష్య బృందం.

# ఘనంగా శ్రీ నృసింహ జయంతి ఉత్సవం



సింహాచలం : సింహగిరి పై శ్రీ వరాహలక్ష్మీ నారసింహ స్వామి ఆలయం లో శ్రీ నృసింహ జయంతి మరియు శ్రీ నమ్మాళ్వార్ ఉత్సవం గురువారం నాడు వైధికులు అధికారులు ఘనంగా నిర్వహించారు.

భాలబోగం మంగళాశాసనము అనంతరం మధ్యాహ్నం 3:30 గంటల కు ఆవకాశం జరిపించి ఆలయం కడిగించి 4 గం లకు ఆరాధన ప్రారంభించి సంప్రోక్షణ జరిపి శ్రీ నమ్మాళ్వార్ తిరునక్షత్రం సేవాకాలం శ్రీ నృసింహ ఆవిర్భావ ఘట్టం విన్నపం జరిపి రాజభోగం విశేష భోగములు రాత్రి అవసరము నివేదనలు జరిపించి మంగళా శాసనము చాత్తు మొరై మొదలగు వైధిక కార్యక్రమములు విశేషంగా జరపారు.

కృష్ణా పురం గోశాల లో జరిపే నృసింహ జయంతి వేడుకలు లో దేవస్థానం ఈ ఓ ఎం వేంకటేశ్వర రావు హాజరై పూజలు జరిపారు.

# ప్రభుత్వ పథకాలను అర్హులకు అందేటట్లు కృషి చేయాలి



గాజువాక : పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులందరికీ అందేటట్లు వైకాపా శ్రేణులు కృషి చేయాలని గాజువాక 66 వవార్డ్ వైఎస్ఆర్సిపి అభ్యర్థి సౌకత్ అలీ కోరారు. గురువారం వార్డు అధ్యక్షుడు,వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి సౌకత్ అలీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అర్హులకు నవరత్నాలలో భాగంగా రైతు కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు ,జగనన్న విద్య దీవెన , మరియు వైఎస్ఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు.

అనంతరం వార్డ్ కార్యాలయంలో ముఖ్య నాయకులు కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో సౌకత్ అలీ మాట్లాడుతూ నవరత్న పథకాలు అర్హులందరికీ అందే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలన తెలియజేశారు .ఈ కార్యక్రమంలో వార్డు సెక్రటరీ కుప్పిలి సత్యనారాయణ, మైనార్టీ ప్రెసిడెంట్ ,పజులు రెహ్మాన్ ,చిత్రాడ వెంకట, వై.కనకారావు ఆరిఫ్,మున్వర్, రబ్బాని ,అర్షద్ , హసన్ ,ఆది, లక్ష్మి, సుమతి ,మంగ, లక్ష్మి, జ్యోతి , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ యూనివర్సిటీ

### విద్యార్థుల సందేహాలకు ఫోన్‌లో సమాధానమివ్వనున్న అధికారులు

ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ప్రతీ నెల మెదటి శుక్రవారం డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ నెల 5వ తేదీ ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు వర్సిటీ అధికారులు విద్యార్థుల సందేహాలకు ఫోన్‌లో సమాధానమిస్తారు. విద్యార్థులు 0891 2844455 నంబరుకు ఫోన్ చేసి తన సందేహాలకు అధికారుల దృష్టికి తీసుకువెళ్లవచ్చును. ప్రతీ నెల మొదటి శుక్రవారం డయల్ యువర్ యూనివర్సిటీని నిర్వహించడం జరుగుతుదని పరిపాలనా విభాగం డిఆర్ ఎం.వి.ఎస్.ఎస్ ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# టీడీపీలో చేరికలు



విశాఖపట్నం : విశాఖ టీడీపీ ఎన్టీఆర్ భవన్ కార్యాలయంలో విశాఖ టీడీపీ అర్బన్ జిల్లా అధ్యక్షులు మరియు దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ సమక్షంలో 33వార్డ్ కార్పోరేటర్ అభ్యర్థి విళ్లూరి తిరుమల దేవి విళ్లూరి చక్రవర్తి దంపతుల ఆధ్వర్యంలో అల్లిపురం, అమ్మవారి వీధి, కొల్లి వారి వీధి వెంకటేశ్వర మెట్టలకు చెందిన వైస్సార్ సీపీ కార్యకర్తలు వి.దాసా రావు, బీజేపీ నాయకురాలు అరుణ జ్యోతి, కాగితాల పద్మ, జనసేన నాయకులు కొల్లి చిరంజీవి, గణేష్, మరియు బీజేపీ, వైస్సార్సీపీ జనసేనకార్యకర్తలు, 50 మంది యువత తదితరులు చేరారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ కార్యకర్తలు తిరుమల రెడ్డి, రాంబాబు, వాసు, సత్యా రావు, త్రిమూర్తి, చిన్న, సూర్యనా రాయణ, రాజేష్, శ్రీను, రమేష్, కొల్లి సత్యవతి, లక్ష్మీ కాంతం, గంగ,చంద్ర కళ, వరలక్ష్మి, భాగ్యలక్ష్మి, బూత్ ప్రెసిడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ అత్యధిక మెజార్టి టీడీపీ అభ్యర్థిని గెలిపించు కొంటాం అని ప్రతిజ్ఞ చేశారు.

# యువతి అనుమానాస్పద మృతి



విశాఖ క్రైమ్ : ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల అక్కయ్యపాలెం చెక్కుడు రాయి బిల్డింగ్ వద్ద బుధవారం రాత్రి ఓ యువతి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన వెలుగు చూసింది దివ్య అనే 20 ఏళ్ల వయస్సు ఉన్న యువతి వసంత అనే ఓ మహిళ ఇంట్లో ఆమెతో కలిసి గతకొద్దికాలంగా గా ఉంటోంది గురువారం ఉదయం దివ్య ఒంటిపై కాలిన గాయాలు మొహం పై దెబ్బలు కలిగి ఉండి అనుమానాస్పద స్థితిలో మృతి చెందడాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.

దీంతో ఫోర్త్ టౌన్ ఎస్ ఐ సూర్యనారాయణ సంఘటనా స్థలానికి చేరుకుని సంఘటన గురించి చుట్టుపక్కల వారి వద్ద నుంచి సమాచారాన్ని సేకరించారు హత్యగా భావిస్తున్న ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి ఇ దర్యాప్తు చేస్తున్నారు ప్రస్తుతానికి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేయగా పోస్టుమార్టం నివేదిక ఆధారంగా ఈ కేసును దర్యాప్తు చేస్తామని ఎస్ఐ సూర్యనారాయణ తెలిపారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మధురవాడ : మహా విశాఖ 6 వ వార్డ్ పరిధి పీఎంపాలెం విద్యుత్ సబ్ స్టేషను పెప్సీ 33/11కెవి పీడర్ సంబంధించిన చెట్టు కొమ్మలు తొలగింపు మరియు ఎబి స్విచ్ మరమ్మత్తులు కారణంగా ఈ రోజు ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రొండు గంటల వరకు పిలకవానిపాలెం, బింద్రానగర్, ధర్మపురి లే అవుట్, కార్ షెడ్, చాణక్యపురి లే అవుట్, పీర్లెస్ కాలనీ, షిప్యార్డ్ కాలనీ, ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ తదితర ప్రాంతాలల్లో జోన్ 3 డివిజినల్ ఇంజనీర్ సింహాచలం నాయుడు ఆదేశాలు మేరకు విధ్యుత్ సరపరా నిలిపి చేయనున్నట్లు వినియోగదారులు సహకరించ వలసినిదిగ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే మధురవాడ విద్యుత్ సబ్ స్టేషను కొమ్మాది ఫీడెర్ పై ఉన్నటువంటి కే 1 కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, అమరావతి కాలనీ, కొమ్మాది విలేజ్, నోవోదయా, దేవి(మెట్ట, బక్కన్నపాలెం, గాయత్రీ ఇంజనీరింగ్ కాలేజీ, సేవ నగర్ తదితర ప్రాంతాల్లో విధ్యుత్ సరపరా నిలిపి చేయనున్నట్లు వినియోగదారులు సహకరించ వలసినిదిగ అధికారులు కోరారు.



వైకాపా ఎమ్మెల్సీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంఘం ప్రెసిడెంట్ జంగా కృష్ణమూర్తి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న సీనియర్ జర్నలిస్ట్ ఎన్.రవికుమార్

# అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ



గాజువాక: ఎన్నో పోరాటాలు , మరెన్నో త్యాగాలు, అమరవీరుల ఆత్మబలిదానంతో ఏర్పాటైయిందే తెలంగాణ అని తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఉక్కు జనరల్ మేనేజర్ బి.రాజ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఉక్కునగరంలో తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి, అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ సంఘం ప్రతినిధులు నివాళులు అర్పించారు. ఉక్కు జనరల్ మేనేజర్ రాజ్ కుమార్ తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి చెందిన విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు ఉక్కు ఉత్పత్తి, ప్రగతిలో కీలకంగా పనిచేస్తూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. దేశంలో 29 వ రాష్ట్రంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో రాణిస్తున్నదన్నారు. బారీ, మధ్యతరహా ప్రాజెక్టులను నిర్మాణం చేసి వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత నిస్తున్నదన్నారు, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో మంది అమరవీరులు తమ ప్రాణాలను సైతం ధారబోసారని, అమరవీరుల ఆశయసాధన సాకారమె నేటి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమన్నారు. కార్యక్రమంలో ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన ఉక్కు కోక్ ఒవెన్ విభాగం జనరల్ ఫోర్ మెన్ కె.పరమేశ్వర్ ను సంఘం ప్రతినిధులు పుష్ప గుచ్చం, శాలువా, జ్ఞాపిక ను అందచేసి ఘనంగా సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉక్కు టెక్నికల్ సర్వీసెస్ విభాగాధిపతి ఆర్.రవీందర్, అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జి.ఆనంద్, ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, కోశాధికారి జి.మల్లేశం, ప్రతినిధులు ఏ.రవీంద్రనాథ్, టి.ప్రభాకర్ రావు, తాండ్ర కనకరాజు, ఎం.గోపాల్, ఎన్. నర్సింగ రావు, కె.పరమేశ్వర్, ఏ.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అంటే గుర్తుకు వచ్చేది

## రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

### వైసీపీ 50వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి వావిలపల్లి ప్రసాద్



కంచరపాలెం : ఒకప్పుడు ప్రజాస్వామ్యం అనే పదం అంటే గుర్తుకొచ్చేది అబ్రహం లింకన్ ,కమ్యూనిజం అనే పదం వింటే గుర్తుకు వచ్చేది కార్ల్ మార్క్స్ గుర్తుకు వచ్చేవారని ఇప్పుడు సంక్షేమం అనే పదం అంటే గుర్తుకు వచ్చేది ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని వైసీపీ 50 వ వార్డు కార్పోరేటర్ అభ్యర్థి వావిలపల్లి ప్రసాద్ పెర్కొన్నారు .రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర పథకం ద్వారా రెండవ విడత వారి అకౌంట్ కు పదివేల రూపాయలు జమ చేయనున్న నేపథ్యంలో ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున సమావేశమై ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గున్న వావిలపల్లి ప్రసాద్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కరోనా వ్యాప్తి నేపథ్యంలో రాష్ట్రంలో సమర్ధవంతమైన పాలన అందిస్తూ కష్ట కాలంలో రాష్ట్ర ప్రజలకు చేయూతనిచ్చే విదంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. విపత్ కర పరిస్థితుల్లో ఆటో కార్మికులకు చేయుత నిచ్చే విదంగా నాలుగు నెలల ముందుగానే వాహన మిత్ర పథకం ద్వారా పదివేల రూపాయలు ఆటో డ్రైవర్ల బ్యాంక్ ఖాతాలో జమ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు .ఇంత టి ఆర్థిక సంక్షోభంలో కూడా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సంక్షేమ పితామహునిగా ఈసందర్భంగా ఆయన అభివర్ణించారు.

# విజయభాను సంపాదకీయం

## అల్లర్లలో అమెరికా

అందరికి శకునం చెప్పే బల్లి కుడితిలో పడ్డదన్నట్టు- మానవహక్కులు, అంతర్గత సమస్యలపై దేశాలను వేలెత్తి చూపే అమెరికా జాతి కలహాలతో కుతకుతలాడుతున్నది. గత నెల 25వ తేదీన ఒక నల్లజాతీయుడు ఫ్లాయిడ్ పోలీసుల మొరటుదనం వల్ల మరణించడంతో దేశవ్యాప్తంగా నిరసనలు చెలరేగాయి. ఈ ప్రదర్శనలు హింసాత్మకంగా మారి దాడులు, విధ్వంసాలు, లూటీలకు దారితీశాయి. నిరసనలు వందల నగరాలకు విస్తరించడమే కాకుండా శ్వేతభవనం ముందుకుచేరాయి. కొంత ప్రాణనష్టం కూడా జరిగింది. నిరసనలు హింసాత్మకంగా మారిన నేపథ్యంలో సైన్యాన్ని రంగంలోకి దింపుతామని దేశాధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. నిరసనలను కఠినంగా అదుపుచేయడం లేదంటూ ఆయన రాష్ట్ర ప్రభుత్వాలపై విరుచుకుపడ్డారు. కరోనా మహమ్మారి పెచ్చరిల్లినప్పటికీ, ఆగ్రహావేశాలు పెల్లుబుకడం గమనార్హం. ఫ్లాయిడ్ మరణం పట్ల అంతర్జాతీయంగా కూడా తీవ్ర నిరసన వ్యక్తమవుతున్నది. నిరసనకారులకు కెనడా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్ తదితర అమెరికా మిత్రదేశాల్లోనూ సంఘీభావం వ్యక్తం కావడం విశేషం.

నల్లజాతీయుల పట్ల పోలీసులు అమానుషంగా ప్రవర్తిస్తున్నారనే భావన వారిలో బలపడి ఉన్నది. ఈ కారణంగా అమెరికాలో తరచూ అల్లర్లు చెలరేగుతున్నాయి. ఫ్లాయిడ్ మరణ ఘటన కూడా నల్లజాతీయుల మనసును తీవ్రంగా గాయపరిచిందనడంలో సందేహం లేదు. అయితే వారి నిరసనలు హింసాత్మకంగా, విధ్వంసకరంగా మారడమే ఆందోళనకరం. అమెరికా చరిత్రలో నల్లజాతీయులు శాంతియుత ఉద్యమాల ద్వారా అనేక విజయాలు సాధించారు. క్రైస్తవ మతసూత్రాలతో, మహాత్మాగాంధీ సత్యాగ్రహంతో ప్రేరణ పొందిన మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ నాయకత్వంలో సాగించిన శాసనోల్లంఘన, శాంతియుత ఉద్యమాలను నల్లజాతీయులు విస్మరించకూడదు. నల్లజాతి బాలలు తెల్లజాతి బాలలు చేతులు కలిపే రోజు రావాలన్న మార్టిన్ లూథర్ కింగ్ కల సాకారం కావడానికి ఇంకా చాలా దూరమే ఉండవచ్చు. కానీ నల్లజాతీయుల శాంతియుత ఉద్యమాలు శ్వేతజాతీయుల సంఘీభావాన్ని కూడా చూరగొన్నాయి. పాలకులు దిగివచ్చి వివక్షాపూరిత చట్టాలను మార్చవలసి వచ్చింది. బస్సు ప్రయాణంలో తెల్లజాతీయులకు లేచి సీటు ఇవ్వాలనే చట్టానికి వ్యతిరేకంగా, 1955లో నల్లజాతీయులు 381 రోజులపాటు బస్సులనే బహిష్కరించి మైళ్లకొద్ది నడిచివెళ్ళడం ఒక చరిత్రాత్మక ఘట్టం.

అమెరికా పాలకులు ఆర్థికాభివృద్ధిపై చూపిన ఆసక్తిని సామాజిక ప్రగతిపై చూపకపోవడం అసలు అల్లర్లకు కారణం. ఈ నిరసనల తీవ్రతకు మరో కారణం- ఆర్థిక పరిస్థితులే. కొంతకాలంగా అమెరికా ఆర్థిక అనిశ్చితిని ఎదుర్కొంటున్నది. ఈ అనిశ్చితిని ఆసరాగా చేసుకొని జాత్యభిమానాన్ని రెచ్చగొట్టడం ద్వారానే ట్రంప్ అధికారానికి వచ్చారు. అగ్నికి ఆజ్యం తోడైనట్టు ఆర్థిక వ్యవస్థను కరోనా వైరస్ మరింత దెబ్బతీసింది. ఇప్పటికైనా అమెరికా ప్రభుత్వం మూల సమస్యను పరిష్కరించడానికి యత్నించాలి. అమెరికా అనుభవాన్ని ఇతర దేశాలు కూడా గమనించి ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దవలసిన అవసరాన్ని గుర్తించాలి.

## బీహార్ కార్మికుల స్వస్థలాలకు తరలింపు




అనకాపల్లి : తమ స్వస్థలాలకు నడుచుకుంటూ వెళుతున్న బీహార్ కార్మికులను గురువారం భాష చారిటబుల్ ట్రస్ట్ సమాలోచన, లిబ్ టెక్ ఇండియా అలాగే అజీమ్ ప్రేమ్ జీ ఫిలాన్ త్రొ పిక్ ఇనిషియేటివ్ ఆర్థిక సహకారంతో ప్రైవేటు వాహనంలో తరలించారు .పట్టణ ఎస్ ఐ చక్రధర్ వా హనన్నీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు సమీపంలోని అట్లూరు లో రైస్ మిల్లులో పనిచేసే నలుగురు కార్మికులు వారి స్వస్థలాలకు వెళ్ళడం కోసం రెండు రోజుల క్రితం నడక దారిన బయలుదేరి అనకాపల్లి కి చేరుకున్నారుఅని వీరిని ట్రస్టు సభ్యులు అనకాపల్లి నూకాలమ్మ అర్చివద్ద ఆహారం ప్యాకెట్లు పంపిణీ చేసి భాష చారిటబుల్ ట్రస్ట్ వలంటీర్లు ఆహారం పెట్టించి వారికి రవాణా సౌకర్యం కల్పించి పంపిస్తామని నచ్చజెప్పి వారికి రాత్రి విశ్రమించడానికి సౌకర్యం కల్పించారన్నారు. వీరికి మెడికల్ పరీక్షల అనంతరం రవాణా సౌకర్యానికి కావలసిన 44 వేల రూపాయలకు ప్రైవేట్ ట్రావెల్స్ వారితో మాట్లాడి వాహనాన్ని సమకూర్చి , కావలసిన ఆహారాన్ని చెప్పులనుసమకూర్చి పంపించడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు హెూమియో వైద్యులు డాక్టర్ శశిధర్ , ట్రస్ట్ వాలంటీర్ శివ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ యోగ ప్రియ తదితరులున్నారు.

## అబ్బురపరిచిన వాతావరణం
### సేదతీరిన జనం



దేవరాపల్లి : ఎండ తీవ్రతతో ఇబ్బందులు పడుతున్న గ్రామీణ ప్రాంత ప్రజలకు గురువారం ఉదయం ఒక్కసారిగా ఆకాశంలో మబ్బులు వేయడంతో చల్లని వాతావరణం నెలకొంది. అయితే మబ్బులు వేసిన కొద్దిసేపటికే భారీ వర్షం కురవడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. వాతావరణం చల్లబడడం వల్ల ప్రజలు ఎంతో సేద తీరారు. అరగంట నుంచి గంట పాటు వర్షం కురవడంతో దేవరపల్లి లోని పలు ప్రాంతాలు జలమయ మయ్యాయి. వాహనదారులు ఇబ్బం దులు గురయ్యారు. ఈ వర్షం చిరు వ్యాపారులు, తోపుడుబండ్ల వ్యాపారు లకు తీవ్ర అసౌకర్యం కలిగించింది. వర్షంతో పాటు పిడుగు పడటంతో పొలంలో పనిచేసే రైతు కూలీలు రైతులు ఇళ్లకు పరుగులు తీశారు. విద్యుత్ సరఫరాలో కూడా చాలాసేపు అంతరాయం కలిగింది. ఇలా అర్థాంతరంగా వర్షం పడడం కూడా మంచిది కాదని పలువురు పేర్కొం టున్నారు. ఎండ వేడిమి అనంతరం వర్షం పడడం వల్ల అనారోగ్య పాలవుతారని ఆందోళన చెందు తున్నారు. వాతావరణం చల్లబడడం వల్ల కరోనా వైరస్ వ్యాప్తి చెందే అవకాశాల్ను ఉన్నాయని మరికొందరు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఏది ఏమైనప్పటికీ నగర ప్రజలకు ఈ వర్షం ఎండ తాపం నుంచి ఊరట నిచ్చింది అని చెప్పక తప్పదు.

## స్వచ్ఛంద సంస్థల సేవలు ప్రశంసనీయం
### ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్



ఏలేశ్వరం : సమాజంలో స్వచ్ఛంద సంస్థల సేవలు ప్రశంసనీయమని ప్రత్తిపాడు శాసన సభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు.

ఏలేశ్వరం మండలం పేరవరం గ్రామంలో విద్యుత్ ఘాతానికి రెండు చేతులు కోల్పోయిన చరణ్ కుటుంబానికి సిరిపురం కు చెందిన మనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 20 వేల రూపాయల నగదు, 50 కిలోల బియ్యం, నిత్యవసర వస్తువులను ఎమ్మెల్యే పర్వత చేతులమీదుగా బాధితుని కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో నిరుపేదలను, వలస కూలీలను వివిధ స్వచ్ఛంద సంస్థలు అన్ని విధాల ఆదుకున్నాయన్నారు. అనంతరం గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో మనం సేవా ఫౌండేషన్ చైర్మన్ మానూరి లతా గంగరాజు, ప్రణీత్, చరణ్, బదిరెడ్డి గోవింద్, మూదినారాయణస్వామి, ఉద్యానవన శాఖ అధికారిని కే.దివ్యశ్రీ, ఐసిడిఎస్ సిబ్బంది ఉన్నారు.

## నాడు - నేడు పనులు వేగవంతంగా పూర్తి చేయాలి
### -రూరల్ డీఈఓ జ్యోతికుమారి



దేవరాపల్లి : రాష్ట్ర ప్రభుత్వం నాడు - నేడు కార్యక్రమం లో భాగంగా పలు పాఠశాలల అభివృద్ధికి శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా దేవరాపల్లి మండలం లో గురువారం నాడు - నేడు పనుల నోడల్ అధికారి రూరల్ డీఈఓ జ్యోతి కుమారి ఆకస్మిక పర్యటన చేశారు. మండలంలోని చింతలపూడి గరిశింగి, తెనుగుపూడి, దేవరాపల్లి మొదలగు గ్రామాల్లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో జరుగుతున్న పనులను ఆమె పర్యవేక్షించారు. పనులను వేగ వంతంగా పూర్తి చేయాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆదేశించారు. ఆమె వెంట దేవరాపల్లి ప్రధానోపాధ్యాయులు బి.చంద్రశేఖర్, చింతలపూడి పాఠశాల ప్రధానోపాధ్యా యులు పి. సుభాష్ చంద్రబోస్ తదితర ఉపాధ్యాయులు ఉన్నారు.

## దళితుల శ్రేయస్సుకు పాటుపడాలి



ఎస్.రాయవరం : రాష్ట్రం లో దళితుల పై భౌతిక దాడులు జరుగుతున్నాయని దళిత ప్రభుత్వఉద్యోగుల పై అణిచివేత జరుగుతుందని, దళితులకు కేటాయించిన అసైన్డ్ భూములను ప్రభుత్వం దురాక్రమణ చేస్తున్నదని ప్రముఖ న్యాయవాది మరియు దళిత బహుజన నాయకుడు జె.సి. రామకృష్ణ విమర్శిం చారు. దళితుల పట్ల ప్రభుత్వం వివక్షత ను చూపుతున్నారని దళితుల అభ్యున్నతికి ఆటంకం కలిగిస్తున్నారని భారత రాజ్యాంగ రిజర్వేషన్లు ద్వారా ఎన్నికైన ప్రజ ప్రధినిధులు యావత్ దళితుల అభివృద్ధి కై తమ గళమెత్తాలని దళితుల శ్రేయస్సుకు పాటుపడలని తెలిపారు.లేని పక్షంలో యావత్ దళితుల జాతులు బానిసత్వం లో మెగ్గుతాయాని హెచ్చరించారు.

## వృద్ధులకు మందులు పంపిణీ



అనకాపల్లి : మండలంలో పిసినిగాడ పంచాయితీ బిఆర్టీ కోలనీలో 200 మంది వృద్దులకు మందులుపంపినీ కార్యక్రమం నిర్వహించారు. కీర్తిశేషులు రత్నాల వైకుంఠ రావు మాస్టర్ జ్ఞాపకార్థం వారి కుమారులు ఫార్మాసిస్ట్స్ కాన్ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు "రత్నాల ప్రకాశరావు" ఆధ్వర్యంలో

సుమారు 200 మంది వృద్దులకు వారి సమస్యానుసారంగా సామాజిక దూరాన్ని పాటిస్తూ మందులు పంపిణీ చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్ట్స్ రత్నాల గిరిజ రాణి, కాంద్రేగుల లలిత , గ్రామ పెద్దలు మొల్లేటి శివాజీ, బుద్ధ నాగేశ్వరరావు ,బుద్ధ సత్యనారాయణ, యల్లపు వెంకటరావు మాజీ ఎంపీటీసీ, పెంటకోట శ్రీను, ఆరు గొల్ల కొండబాబు మాస్టర్, సరిసా భాస్కర్ రావు, పీలా సంతోష్ మొల్లేటి హైమా, ఎఎన్ఎం లు గీత,భారతి మరియు హెల్త్ వర్కర్స్ రమ్య ,అంగన్వాడి టీచర్ శ్యామల గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ వాహనమిత్ర పథకంలో
### విశాఖజిల్లాకు ప్రధమస్థానం



విశాఖపట్నం: వైయస్ఆర్ వాహనమిత్ర పథకానికి సంబంధించి సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలోనే విశాఖజిల్లా ప్రధమస్థానంలో నిలిచింది. ఈ పథకానికి సంబంధించి గతేడాది అర్హులైన లబ్ధిదారులతో కలిపి ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 2,63,445 మందికి, విశాఖజిల్లాలో 36,429 మందికి 36.42 కోట్లు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖజిల్లా తరపున ఎమ్మెల్యేలు బూడి ముత్యాలనాయుడు, తిప్పల నాగిరెడ్డి, కరణం ధర్మశ్రీ, అధీప్‌రాజు, విఎంఆర్డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసు, జిల్లా కలెక్టర్ వి.వినయ్‌చంద్, డిటిసి జి.సి.రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జలాల వివాదం : రెండు రాష్ట్రాల ఆమోదం

బోర్డు ఛైర్మన్ పరమేశం మాట్లాడుతూ.. కృష్ణ నదిపై నిర్మించే అన్ని ప్రాజెక్టుల డీపీఆర్‌లను రెండు రాష్ట్రాల ఇరిగేషన్ శాఖలు తమకు సమర్పించాలని కోరినట్లు తెలిపారు. అలాగే గత ఏడాది తీసుకున్నట్లు గానే ఈ నీటి సంవత్సరంలో కూడా 66-34 నిష్పత్తిలో నీటి కేటాయింపులకు రెండు రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించాయని పేర్కొన్నారు. శ్రీశైలంలో విద్యుత్‌ను ఇరు రాష్ట్రాలు 50-50 శాతం వాడుకునేలా ఒప్పందం కురినట్లు వెల్లడించారు.

**అప్పటి వరకు ఎలాంటి నిర్మాణాలు వద్దు**

భేటీ అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో బోర్డు చైర్మన్ పరమేశం మాట్లాడుతూ.. 'రెండో దశ టెలిమెట్రీని అమలు చేసేందుకు రెండు రాష్ట్రాలు ఆమోదం తెలిపాయి. ఈ ఏడాది నీటి వినియోగాలపై చర్చించాము. శ్రీశైలం-సాగర్ కేటాయింపుల్లో తెలంగాణ ప్రభుత్వం గతంలో పలు అంశాలను లెవనెత్తింది. ఏపీ కూడా పలు అభ్యంతరాలను తెలిపింది. ఇరు రాష్ట్రాలు లేవనెత్తిన అంశాలను కేంద్ర జలాశక్తి శాఖకు పంపాము. దీనిపై కేంద్రం తుది నిర్ణయం తీసుకుంటుంది. రెండు రాష్ట్రాలు చేపట్టబోయే ప్రాజెక్టులకు సంబంధించి పూర్తి డీపీఆర్ నివేదికలు ఇచ్చే వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దు. గతంలో వాడుకొని నీళ్లను భవిష్యత్‌లో ఇవ్వాలని తెలంగాణ కోరిన అంశంపై చర్చ జరిగింది. దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు

**రావాల్సిన నీళ్లు మాత్రమే వాడుకుంటాం..**

మిగుల జలాల వాడకంపై కమిటీ వేశాము. ఆ కమిటీ రిపోర్ట్ వచ్చాక నిర్ణయం తీసుకుంటాము. కమిటీ ఇప్పటికే ఒకసారి వీడియో కాన్ఫరెన్స్ జరిపింది. పోతిరెడ్డిపాడు ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన నీళ్లను మాత్రమే వాడుకుంటామని చెబుతోంది. పట్టిసీమ 45 టీఎంసీల్లో ఇరు రాష్ట్రాలకు ఎంత మేరకు రావాలని అనే దానిపై జలాశక్తికి పంపాము. బోర్డ్ నిధుల సమస్య పరిష్కారం అయినట్లు ఇరు రాష్ట్రాలు ఒప్పుకున్నాయి. ఉద్యోగుల విషయంలో కొన్ని చిన్న చిన్న విషయాలను చూసుకుని బదిలీలు చేయాలి. బోర్డు తరలింపు అనేది కేంద్ర జలశక్తి ఆధీనంలో ఉంటుంది.' అని అన్నారు. ఈ భేటీకి బోర్డు చైర్మన్ పరమేశంతో పాటు ఇరు రాష్ట్రాల నీటిపారుదలశాఖ కార్యదర్శులు రజత్‌కుమార్, ఆదిత్యనాథ్‌దాస్, ఈఎన్‌సీలు మురళీధర్, నారాయణరెడ్డిలు హాజరు అయ్యారు. ఆంధ్రప్రదేశ్ తరపున ఆదిత్యాథ్ దాస్ బోర్డు ముందు వాదనలు వినిపించారు.

## సీఎం సహాయనిధికి పెద్ద ఎత్తున విరాళాలు

అందజేశారు.

కోవిడ్ - 19 నివారణలో భాగంగా ముఖ్యమంత్రి సహాయనిధికి విశాఖపట్టణం అల్లిపురంకి చెందిన కల్వరి బాప్టిస్ట్ చర్చి రూ. 10లక్షలు, ఏయూ అఫిలియేటెడ్ బిఈడీ కాలేజెస్ ఆఫ్ విశాఖపట్టణం, విజయనగరం డిస్టిక్ట్స్ రూ. 3లక్షల 65 వేలు, ఏపీ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ డిగ్రీ కాలేజెస్ అసోసియేషన్, విజయనగరం జిల్లా రూ. లక్ష, ఎన్‌బిఎమ్ లా కాలేజి(విశాఖపట్టణం) రూ. 25 వేలు, విశాఖపట్టణం రుషికొండ వుడా హరిత టౌన్‌షిప్ రెసిడెంట్స్, ఫ్లాట్ ఒనర్స్ రూ. లక్ష విరాళంగా అందించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి వైఎస్ జగన్‌ను కలిసి సీఎం సహాయనిధి కింద అందిన చెక్కులు, డీడీలను అందజేశారు.

## కేరళ ఏనుగు మృతిపై కేంద్రం సీరియస్..



ఢిల్లీ : కేరళలో జరిగిన ఏనుగు మృతి ఘటనను కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించింది. నిందితులను వదిలిపెట్టబోమని హెచ్చరించింది.. నిందితులను పట్టుకునేందుకు కేసు దర్యాప్తులో ఏ ఒక్క అంశాన్ని వదలబోమని పేర్కొంది. బాణాసంచా తినిపించి చంపడం భారతీయ సంస్కృతి కాదని కేంద్ర అటవీశాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్ అన్నారు. పైనాపిల్‌లో బాంబు పెట్టి ఏనుగు మృతికి కారణమైన వారిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్‌టాటా స్పందిస్తూ.. అమాయక ఏనుగును క్రూరంగా అంతమొందించిన ఘటన తనని కలచివేసిందన్నారు. అమాయక జంతువుల హత్యను సాటి మనుషుల హత్యగానే పరిగణించాలని పేర్కొన్నారు. క్రికెటర్ విరాట్ కోహ్లీ దంపతులు స్పందిస్తూ ఘటనను తీవ్రంగా ఖండించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాలీవుడ్ నటులు అక్షయ్ కుమార్, జాన్ అబ్రహం, శ్రద్ధాకపూర్, రణ్‌దీప్ హుడా, తెలుగు నటి ప్రణీత డిమాండ్ చేశారు. ఏనుగు ప్రాణం తీసిన నిందితుల ఆచూకీ తెలిపితే రూ. 50 వేలు ఇస్తామని హ్యూమన్ సొసైటీ ఇంటర్నేషనల్ ఆఫ్ ఇండియా బహుమతి ప్రకటించింది. ఆహారం కోసం తిరుగుతున్న ఏనుగు ఓ పండును తిన్నది. అయితే ఆ పండులో పేలుడు పదార్థాలు ఉండటంతో దాని దవడలు, నోటికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో బాధను తాళలేక సమీపంలోని ఓ నదిలోకి దిగింది. తన నోటిని నీటిలోకి ముంచి ఉపశమనాన్ని పొందింది. ఆహారం లేకపోవడం, గాయాల తీవ్రత ఎక్కువ కావడంతో గతనెల 27న ప్రాణాలు విడిచింది. ఏనుగుకు పోస్ట్‌మార్టమ్ నిర్వహించగా అది నెలరోజుల గర్భిణి అని తేలింది. గాయాలతో ఉన్నప్పటికీ ఏనుగు ఎవరికీ హాని చేయలేదు. ఈ ఘటనపై కేరళ సర్కార్ దర్యాప్తునకు ఆదేశించింది. కేంద్రం రాష్ట్రాన్ని నివేదిక కోరింది.

# వైసీపీ ప్రభుత్వ పనితీరు నిరంకుశత్వ పాలనను మరిపిస్తుంది



భీమునిపట్నం : వైసీపీ ప్రభుత్వ పనితీరు నిరంకుసత్వ పాలనను మరిపిస్తుశీదని భీమిలి డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు విమర్శించారు. బుధవారం స్థానిక టీడీపి కార్యాలయంలో అయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటయి సంవత్సరం గడుస్తున్నా పేదలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయిందని గంటా నూకరాజు అన్నారు. ఏ ప్రభుత్వం అయినా ప్రజా సంక్షేమాన్ని, పేద మధ్యతరగతి ప్రజల ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేవిధంగా చేస్తుందని కానీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రం దానికి భిన్నంగా ఉందని అన్నారు.

ముఖ్యంగా సామాన్యుల జీవితాల మీద ఎక్కువ ప్రభావం చూపించే ఇసుక కొరత నేటికి తీరడం లేదని అన్నారు. కొత్త ఇసుక పాలసీ తెస్తున్నామని చెప్పి ప్రభుత్వం ఏర్పాటుకు ముందు నాలుగు మాసాలు, ఇప్పుడు కరోనా కారణంగా రెండు మాసాలు భవన నిర్మాణ కార్మికులు పనులులేక ఖాళీగా ఉన్నారని, ప్రభుత్వం ఏర్పాటయి సంవత్సర కాలంలో ఆరు మాసాలు పనులులేక పస్తు లుంటున్న వీరిని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలని చెప్పారు.

ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి కావలసిన విధి విధానాలను సక్రమమైన పద్ధతిలో అమలుచేసి వారిని ఆదుకోవాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు.



భారతీయ జనతా పార్టీ విశాఖ పార్లమెంట్ జిల్లా కార్యాలయంలో గురువారం దేవాలయ అర్చకులకు మోడీ కిట్స్ అందజేయడం జరిగింది. బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు వి.రవీంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సాగి కాశీవిశ్వనాథ రాజు చేతుల మీదుగా వితరణ మోడీ కిట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ విశాఖపట్నం బ్రాహ్మణ సెల్ అధ్యక్షులు శ్రీమన్నారాయణరావు పాల్గొన్నారు.

# గురుదేవ ఛారిటబుల్ ట్రస్టు సేవలు చిరస్మరణీయం

**- విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి**



విజయనగరం : విజయనగరం జిల్లా కొత్తవలస మండలం మంగళపాలెంలోని గురుదేవ చారిటబుల్ ట్రస్టు సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ బి.రాజకుమారి గురువారం అన్నారు. గురుదేవ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు రాపర్తి జగదీష్ బాబును జిల్లా ఎస్పీ శ్రీమతి బి. రాజకుమారి తన కార్యాలయానికి పిలిపించి, వారి సేవలను కొనియాడి, సాలువతో సత్కరించి, ప్రశంసా పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి బి. రాజకుమారి మాట్లాడుతూ - కోవిడ్ - 19 సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లా డౌన్ విధించిన నేపథ్యంలో గురుదేవ చారిటబుల్ ట్రస్టు జిల్లా వ్యాప్తంగా విశిష్టమైన సేవలను అందించిందన్నారు. కొత్తవలస, విశాఖపట్నం సిటీలో 58రోజులు నిరంతరంగా ఆహారాన్ని, టిఫిన్స్, టీలను సరఫరా చేయడమే కాకుండా, మాస్తు, శానిటైజర్సును కార్యాలయాలకు పెద్ద ఎత్తున అందించారన్నారు. పేదవారిని గుర్తించి, వారికి నిత్యావసర వస్తువులను, కూరగాయలను అందించి, అందరికి స్ఫూర్తిగా జగదీష్ బాబు నిలిచారన్నారు. గురుదేవ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు శ్రీ రాపర్తి జగదీష్ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ - జిల్లా ఎస్పీగా ప్రజలకు కోవిడ్ 19 పట్ల విస్తృతంగా అవగాహన కల్పించారని, రాత్రి, పగలు అన్న తారతమ్యం లేకుండా క్షేత్ర స్థాయిలో నిరంతరం తిరుగుతూ పోలీసు అధికారుల, సిబ్బందికి స్ఫూర్తిగా నిలిచారని ప్రశంసించారు. అనంతరం, దిశ పోలీసు స్టేషనుకు మౌళిక వసతులను కల్పించాలని కోరుతూ తమ సంస్థ తరుపున రూ 1 లక్ష చెకు జిల్లా ఎస్పీ బి. రాజకుమారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం డిఎస్పీ పి.వీరాంజనేయ రెడ్డి, ఎస్సీ మరియు ఎస్టీ సెల్ డిఎస్పీ బి.మోహనరావు, కొత్తవలస సిఐ జి.గోవిందరావు పాల్గొన్నారు.

# అన్ని దానాల కంటే రక్తదానం గొప్పది

**జిల్లా కలెక్టర్ జె.నివాస్**



శ్రీకాకుళం : అన్ని దానాల కంటే రక్తదానం గొప్పదని, ఒక్క పైసా ఖర్చు లేకుండా చేసే దానం రక్తదానం అని జిల్లా కలెక్టర్ జె.నివాస్ పేర్కొన్నారు. సిక్కోలు యువశక్తి ఆధ్వర్యంలో గురువారం ఉదయం జిల్లా రెడ్ క్రాస్ సంస్థ కార్యాలయంలో రక్తదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో ఉన్న రక్తం కొరతను తీర్చేందుకు యువత ముందుకు రావడం హర్షనీయమని అన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన యువతను హృదయ పూర్వకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన సిక్కోలు యువశక్తికి అభినందనలు తెలుపు తున్నట్లు కలెక్టర్ చెప్పారు. రక్తదానం గురించి చాలాసార్లు మాట్లాడుకున్నామని, విద్య, అన్నదానం చేయాలంటే ఖర్చుతో కూడుకున్నవని, కానీ ఒక పైసా ఖర్చు కూడా లేకుండా చేసే ఏకైక దానం రక్తదానం అని కలెక్టర్ స్పష్టం చేసారు. కాబట్టి జిల్లాలో రక్తం కొరత తీర్చేందుకు యువత ముందుకురావాలని, రక్తదాన కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. తొలుత రెడ్ క్రాస్ వాలంటీర్లతో ముచ్చటించిన ఆయన వాలంటీర్లు మరింత బాగా పనిచేయాలని, రక్తదానం చేసేందుకు యువతను ప్రోత్సహించాలని కోరారు.

అనంతరం రక్తదానం చేసిన దాతలకు సర్టిఫికేట్లను కలెక్టర్ బహూకరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సంస్థ ఛైర్మన్ పి.జగన్మోహనరావు, సిక్కోలు యువశక్తి సంచాలకులు గీతా శ్రీకాంత్, పెంకి చైతన్యకుమార్, సమన్వయకర్తలు సత్య నారాయణ, శ్రీధర్, రెడ్ క్రాస్ వాలంటీర్లు సాయిబాబా, గాయత్రి, శృతి, పద్మ, సంతోష్ , రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 3 అమలు చేయాలి

**100 శాతం ఏజెన్సీలో గిరిజనులకే ఉద్యోగాలు ఇవ్వాలి**

**తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు లో రివ్యూ పిటిషన్ వేయాలి**

అనంతగిరి : హుకుంపేట మండలంలో జీవో నంబర్ 3 సాధన కమిటీ,గిరిజన సంఘం ఆధ్వర్యంలో మండలం సచివాలయంల వద్ద ఆందోళన కార్యక్రమాలు జరిగాయి. హుకుంపేట మండల కేంద్ర తో పాటు సంతారి,తీగలవలస, గన్నేరుపుట్టు పంచాయితీ ల్లో కార్యక్రమాలు జరిగాయి.సంతారి సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు కూడేలి రామబాబు మాస్టర్, శెట్టి సూరిబాబు మాస్టర్ లతో పాటు సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శంకర్రావు, గిరిజన సంఘం మండల నాయకులు మాట్లాడుతూ జీవో నంబర్ 3 రద్దు తో చదువు కున్న తీవ్రంగా నష్ట పోతారని,ఉద్యోగాలు వచ్చే అవకాశం కోల్పోతారని దీంతో నిరుద్యోగం పెరిగిపోతోందని ఆందోళ వ్యక్తం చేశారు. గిరిజన ప్రజలు,నాయకులు,మహిళలు, యూత్ పెద్ద ఎత్తున పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. జీవో నంబర్ 3 రక్షణకు గిరిజన సంఘం సుప్రీంకోర్టు లో రివ్యూ పిటిషన్ దాఖలు చేస్తుందని,ఉద్యోగులు,యువత ముందుకు వచ్చి ఉద్యమాన్ని స్ఫూర్తితో నడపాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల తో పాటు,ప్రజలు,యువత ముందుకొచ్చి విరాళాలు ఇచ్చి ముందుకు ఉద్యమాన్ని నడపాల్సిన అవసరం ఉందని అన్నారు. సచివాలయం ముందు ధర్నా, నిరసన కార్యక్రమం చేపట్టారు. సచివాలయంలో ని డిజిటల్ అసిస్టెంట్ కె రాజాం నాయుడు గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంతారి పంచాయితీ జీవో 3 సాధన కమిటీ నాయకులు కె రమణ మూర్తి, యూత్ నాయకులు రమేష్,వెంకట్,నూకరాజు,అచ్యుత్,అరుణ్ కుమార్,సింహాచలం, శివగణేష్, రాంబాబు,ఈశ్వర్ రాజు,లోవరాజు,తరుణ్ కుమార్రాజు, సింహాచలం రాజు,వీరన్న దొర, ఉమ మహేష్ లు పాల్గొన్నారు. సచివాలయం పరిధిలో కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

# జాతీయ ఉపాధి హామీ పథకం పనులు పరిశీలన

**అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి యు.కూర్మారావు**



అనంతగిరి : గురువారం పెదబిడ్డ పంచాయతీ లోగల మొండిజాంగుడా, చెరుకు మడత, కంటిపురం, మేడపర్తి గ్రామాలలో MGNREGS పనులు సందర్శించడం జరిగింది. పూర్తి రోజులు పనులు కల్పించ బడునని, అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి యు.కూర్మారావు అన్నారు.

# ల్యాండ్ పూలింగ్ పై హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను అమలు చేయాలి

విశాఖపట్నం : విశాఖ నగరానికి ఆనుకొని ఉన్న 10 మండలాల పరిధిలో 54 గ్రామాల్లో 6116.50 ఎకరాలు భూమిని ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం జి.ఒ.నెం.72ను విడుదల చేసింది. దీనిపై లబ్ధిదారులు వ్యతిరేకత తెలియజేసినప్పటికీ తమ ఆదేశాల మేరకు క్రిందిస్థాయిలో లబ్ధిదారుల అనుమతి లేకుండా ఇష్టానుసారంగా, దౌర్జన్యంగా భూముల్లో యంత్రాలను పెట్టి చదును చేయిస్తున్నారు.

విలువైన చెట్లును, జీడి, మామిడి తోటలను తొలగిస్తున్నారు. పట్టాలు లేవుకాబట్టి ఇది ప్రభుత్వ భూమి అని అధికారులు బెదిరింపులకు పూనుకుంటున్నారు. అనేక సందర్భాల్లో భూములలో ఎవరైతే సాగుచేసుకుంటున్నారో వారికే చెందుతుందని గౌరవ హైకోర్టులు తీర్పులిచ్చాయి.

దానిని తుంగలోకి తొక్కి ఏ ఆధారాలు లేవని చెప్పి వారిని భూముల నుండి వెళ్ళగొట్టే చర్యలకు పూనుకోవడం అత్యంత దుర్మార్గం. మీకు అనేక దపాలుగా మా అభ్యంతరాలను తెలియజేశాం. మీరు మాకు న్యాయం చేయలేదు కాబట్టి గత్యంతరం లేని పరిస్థితిలో గౌరవ హైకోర్టును ఆశ్రయించడమైనది. గౌరవ హైకోర్టు మానవతా దృక్పదంతో మేము పెట్టుకున్న రిట్ ఫిటిషన్ పరిశీలించి లబ్ధిదారుల యొక్క ఆమోదం లేకుండా, తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు భూములు తీసుకోవద్దని గౌరవ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది.

ఈ ఫిటిషన్‌తో పాటు మధ్యంతర ఉత్తర్వుల ఆర్డర్‌ను కూడా జతచేస్తున్నాం. ఇప్పటికే ఈ ఆర్డర్ వచ్చినా సబ్బవరం, పద్మనాభం మండల తహాశీల్దార్లు ఖాతారు చేయకుండా భూలబ్ధిదారులను వత్తిడి చేస్తున్నారు.

కావున తమరు జోక్యం చేసుకొని భూముల్లో ఉన్న చెట్లును, భూములను చదును చేయకుండా మాకు న్యాయం చేయాలని, గౌరవ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను అమలు చేయవల్సిందిగా కార్యదర్శి కె.లోకనాధం తెలిపారు.

# ఉపాధి కూలీలను ఆదుకోవాలి

**కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికుల సంఘాలు నిరసన**



విశాఖపట్నం : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ ఆర్ఇజిఎస్)కార్మికులు కరోనా లాక్‌డౌన్‌తో పనులు లేక పస్తులుంటున్నారు. వీరిని ఆదుకోవాలని కోరుతూ కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల అఖిల భారత పిలుపులో భాగంగా గురువారం జగదాంబ సిఐటియు కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడమైనది. ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పనిదినాలు కల్పించాలని, రోజు కూలీ 300 రూపాలయలకు పెంచి, ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు కూడా విస్తరించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు మేరకు నేడు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడమైనది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఉన్న కూలీలకు, ఇతర ప్రాంతాల నుండి వలస వచ్చిన అదనపు కార్మికులకు నేడు గ్రామాల్లో పనులు లేవు. అరకొరగా ఉన్న ఉపాధి పనులు పూర్తి స్థాయిలో కుటుంబపోషణకు సరిపోవడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీలకు నెలకు రూ.7500/-లు, ప్రతి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని, కేరళ తరహాలో 17 రకాల నిత్యావసరాలను సరఫరా చేయాలని నిరసనలో నాయకులు డిమాండ్ చేశారు. ఇప్పటికే ఉపాధి పథకం పనులుచేసిన వారికి బకాయిలను కూడా వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని కోరడమైనది. లాక్‌డౌన్‌తో ఇతర ప్రాంతాల్లో వలస వెళ్లిన వాళ్లు తమ గ్రామాలకు తిరిగి రావడంతో వారికి కూడా ఉపాధి లేక ఆకలితో అలమటిస్తున్నారు. వీరికి తగినట్లు పనులను విస్తృత పరచి, పట్టణ ప్రాంతాలకు కూడా ఉపాధి పనులను విస్తరించి కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేయడమైనది.

ఈ నిరసన కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జి.నాయనబాబు, సిఐ టియు నాయకులు జి.కోటేశ్వరరావు, వి.వి.శ్రీనివాసరావు, ఎస్.అరుణ, చంద్రమౌళి, కృష్ణమూర్తి, దాసు, తదితరులు నాయత్వం వహించారు.

# వర్షాకాలంలో అంటువ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**పారిశుధ్య సిబ్బంది ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి : స్వప్నిల్ దిన్‌కర్ పుండ్కర్**



కాకినాడ : కాకినాడ నగరపాలక సంస్థ కమిషనరు స్వప్నిల్ దిన్ కర్ పుండ్కర్ నగరపాలక సంస్థ పరిధిలో స్థానిక 4వ శానిటరీ సర్కిల్‌లో పారిశుధ్యంను తనిఖీ చేయుటకు వెళ్ళారు. స్థానిక దుమ్ములపేట, ఎ.ఎం.జి.స్కూల్ ప్రాంతం నందు పరిసర ప్రాంతంలో పర్యటించునపుడు కొంతమంది సదరు ప్రాంత నివాసులు బహిరంగంగా మల విసర్జనకు కూర్చొని ఉండుట గమనించి సదరు వ్యక్తులను మందలించి వారి 4 గురు వద్దనుండి రు.50/-లు చొప్పున జరిమానాలు వసూలుచేయ వలసినదిగా శానిటరీ సిబ్బంది కె.సుదర్శన్ ను ఆదేశించినారు. అందుపై ప్రజల నుద్దేశించి కాకినాడ నగరం బహిరంగ మల మూత్ర విసర్జన రహిత నగరముగా ఉన్నదని సదరు పేరు పాడుచేయకుండా ఎవరి ఆరోగ్యం వారు కాపాడుకోవాలని బహిరంగ మల మూత్ర విసర్జనను మానుకోవాలి అని హెచ్చరించినారు.తదుపరి సదరు పరిసర ప్రాంతములకు ట్యాంకర్లు ద్వారా సరఫరా కాబడుచున్న త్రాగునీరు స్వచ్ఛతను నాణ్యతను స్వయంగా క్లోరిన్ శాతంను నమూనా పరీక్షను చేశారు. అదేవిధంగా నగర ప్రధాన సమస్యలులో ఒకటిగా ఉన్న పందుల నగర సంచారం ను అరికట్టడానికి గాను కమిషనర్ వారు ఆదేశములు మేరకు గురువారం నగరములో ఉన్న గైగోలుపాడు, జగన్నాధపురం, దుమ్ములపేట మరియు ఇతర మురికివాడలులో ఉన్న షుమారు 305 పందులను పట్టి నగరము వెలుపలికి తరలించుట జరిగినదని ప్రజారోగ్య విభాగాదికారి పి.ప్రశాంత్ తెలిపినారు.కమిషనర్ వారు నగర ప్రజల నుద్దేశించి రానున్న వానాకాలంల్ల దృష్ట్యా ప్రజలకు అంటువ్యాదులు అయిన డెంగ్యు, మలేరియా వంటి వ్యాదులు రాకుండా ఉండు నిమిత్తం నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం ద్వారా మలేరియా మాసోత్సవంగా జూన్-20 ని ప్రకటించారు. ప్రతిరోజు పారిశుధ్య సిబ్బంది ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించినారు. అదేవిధంగా ప్రజలు అందరు వారి యొక్క నివాస ప్రాంత

పరిసరాలను, వారు పనిచేయుచున్న పరిసరాలను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ముఖ్యముగా డెంగ్యు వ్యాదిని మనుషులుకు సంక్రమింప చేయు దోమలు శుభ్రమైన నీటిలోనే ఉండి వాటి సంతానమును వృద్ధిచేసుకొనునని, కావున ప్రజలు వారు త్రాగిన మంచినీళ్ళ గ్లాస్ లో మిగిల్చిన నీళ్ళలోగాని, మొక్కలకు నీళ్ళుపోసిన తరువాత మిగిల్చిన మగ్గులు, ఇంకనూ ఇళ్ళు శుభ్రపరచి వదిలివేసిన నీటిలో, ప్లాస్టిక్ సంచులలో మిగిలిన నీళ్ళలోగాని ఉండును కాబట్టి ప్రజలు ముందస్తు జాగ్రత్తలులో భాగంగా వాడిననీరు ఏ ప్రదేశములులోను నిల్వ ఉంచకుండా అన్ని సామానులను బోర్లించి ఉంచి తదుపరి వాడుకోవలెనని,

అదే విధంగా ఇంటి చుట్టుపక్కల ఏ విధమైన చెత్త పేరుకుపోకుండా ఉండేలా ప్రతి ఒక్కరు భాద్యతతో మెలగాలని తద్వారా మలేరియా వంటి వ్యాదులు రాకుండా చూసుకొనవచ్చునని తెలుపుచూ ప్రజలు పాటించవలసిన ముందస్తు జాగ్రత్తలుతో ముద్రించిన కరపత్రాలను పంపిణి చేయించాలని దోమలు లార్వా దశలోనే అంతమయ్యే విధంగా క్రిమి సంహారకాలను స్ప్రే చేయాలని ప్రజారోగ్య సిబ్బందిని ఆదేశించినారు. అదేవిధంగా నగరప్రజల ఆరోగ్యం దృష్ట్యా వారు డెంగ్యు,మలేరియా వంటి వ్యాధులు బారిన పడకుండా ఉండుటకు గాను తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలను స్మార్ట్ సిటి నిధులతో ఏర్పాటు చేయబడిన మైకులు, ఎల్.ఈ.డి.స్క్రీన్ల ద్వారా కూడా అవగాహన కల్పించుచున్నామని సదరు సందేశమును నగర ప్రజలు అందరు విని, చూసి విధిగా సదరు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

# పేదల కడుపు నింపేందుకు దాతలు ముందుకు రావాలి

అధ్యక్షుడు సూరాడ అప్పారావు



విశాఖపట్నం : అన్నార్తుల ఆకలి తీర్చడం కోసం 76 రోజులుగా శ్రీ స్వామి వివేకానంద సంస్థ సేవా కార్యక్రమాలు.... నిరుపేదల కడుపు నింపేందుకు.. మనసున్న దాతలు ముందుకు రావాలని.. శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు విజ్ఞప్తి చేశారు. లాక్ డౌన్ కారణంగా.. ఏ ఒక్క నిరుపేద

ఆకలితో ఉండకూడదని ఆశయంతో 76 రోజులుగా అలుపెరగకుండా... సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన వెల్లడించారు. ప్రతీరోజు గర్భిణీలకు, శిశువుల తల్లులకు, మరియు వారి సహాయకులకు, కూరగాయలు అమ్మే రైతులకు, ప్రజల ఆరోగ్యం కోసం శ్రమించే పారిశుధ్య సిబ్బందికి, ప్రజా సేవలో రాత్రి పగలు కష్టపడుతున్న పోలీసులకు, జీవనోపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్న రాత్రి భోజనం అందజేస్తున్నామని తెలియజేశారు. మనసున్న మారాజులు ముందుకు వచ్చి చేయూత అందిస్తే.. మరింత ఎక్కువ మందికి ఆహారం అందిస్తామని.. వివరించారు. ఆహార ప్యాకెట్లు పంపిణీ తోపాటు.. స్థానికంగా ఉన్న ప్రతీ నిరుపేదల ఇంటికే వెళ్లి.. బియ్యం బస్తాలు, కందిపప్పు, పంచదార, నూనె ప్యాకెట్లు, పాల ప్యాకెట్, సబ్బులు రొట్టెలు, పాల ప్యాకెట్లు, కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువులు అందజేస్తున్నామన్నారు.

## ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా

# నాన్‌స్టాప్ మరియు సింగిల్ స్టాప్ బస్సులు ప్రారంభం



విశాఖపట్నం : ఆర్టీసీ కాంప్లెక్స్ నందు ఉన్న ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా మరియు ప్రయాణికుల సౌకర్యార్థం ఏపీయస్ ఆర్టీసీ వారు కాకినాడ, రాజమహేంద్రవరం వైపు వెళ్ళు నాన్ స్టాప్ మరియు సింగిల్ స్టాప్ బస్సులను మద్దిలపాలెం బస్సు స్టేషన్ నుండి నడపడానికి ఏర్పాట్లు చేసిన రిజర్వేషన్ కౌంటర్‌ను సి.రవి కుమార్ చేతుల మీదుగా ప్రారంభించబడినది. ఈ కార్యక్రమములో ఎం పై దానం, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ బస్సులు మద్దిలపాలెం నుండి బయలుదేరి సత్యం జంక్షన్, గురుద్వారా మీదుగా రాజ మహేంద్ర వరం/కాకినాడ వైపు వెళ్ళును. ప్రయాణికులు ఈ బస్సు లను వారు ఉన్న చోటు నుండి www.apsrtconline.in ద్వారా తమ టికెట్‌ను బుక్ చేసుకొని, గురుద్వారా, గాజువాక, కూర్మన్న పాలెంలలో బస్సు ఎక్కవచ్చును. కావున ప్రయాణికులందరూ ఈ మార్పుని గమనించి, ఈ అవకాశాన్ని వినియోగించు కోవలసిందిగా కోరడమైనది.

## పుదుచ్చేరిలో

# 63 కరోనా పాజిటివ్ కేసులు



యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి రాష్ట్రంలో 63 కరోనా పాజిటివ్ కేసులు నమోదు అయినట్లు పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు విలేఖర్లకు తెలిపారు. గురువారం పుదుచ్చేరిలోని మంత్రి మల్లాడి తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు పుదుచ్చేరి రాష్ట్ర వ్యా ప్తంగా 99 పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయని వీటిలో 36 మంది చికిత్స అనంతరం నెగిటివ్ వచ్చి డిశ్చార్జ్ అయ్యారని ప్రస్తుతం 63 పాజిటివ్ కేసులు ఉన్నట్లు తెలిపారు .వీరు జిప్మెర్ తదితర ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు .అదేవిధంగా కరోనా అనుమానితుల నుండి ఇప్పటి వరకు 7576 మందికి పరీక్షల కొరకు శాంపిల్స్ తీసుకోవడం జరిగిందని వీరిలో 7447 మందికి నెగటివ్ రిజల్ట్స్ వచ్చినట్లు తెలిపారు. .మిగిలిన 27 మంది ఫలితాలు రావాల్సి ఉందన్నారు.లాక్ డౌన్ రిలాక్సేషన్ వలన ఇతర దేశాల నుండి ,రాష్ట్రాల నుండి , వందలకొలది వారి నివాస ప్రాంతాలకు రావడంతో పాజిటివ్ కేసులు పెరుగుతున్నాయన్నారు. జూన్, జూలై నెలల్లో ఈ కేసులు ఇంకా ఎక్కువగా పెరగడం జరుగుతుందని 250 నుండి 300 వరకు పుదుచ్చేరిలో పెరిగే అవకాశం ఉందన్నారు .పుదుచ్చేరిలో 500 మంది వరకు ఐసోలేషన్ వార్డులో పడకలు ,వైద్య పరికరాలు చికిత్స కొరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు .ఇతర రాష్ట్రాలలో పాజిటివ్ వచ్చిన వ్యక్తిని ఆ వ్యక్తి ఇంటికి పంపించి ఇంటి దగ్గరే వైద్యచికిత్స చేసే విధంగా ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవడం జరిగిందని రాబోయే రోజుల్లో పుదుచ్చేరి లో కూడాపాజిటివ్ వచ్చిన వ్యక్తి నుండి హామీ పత్రం తీసుకుని అదే విధానాన్ని అమలు చేసే ఆలోచన ఉన్నట్లు తెలిపారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో హిందూ సామ్రాజ్య దినోత్సవం



విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో హిందూ సామ్రాజ్య దినోత్సవం గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యాలయంలోని శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి మాట్లాడుతూ హిందూధర్మాన్ని, హిందూసంస్కృతిని, హిందూ సమాజాన్ని సంరక్షించిన వారిలో అగ్రగణ్యుడుగా పేరుగాంచిన వీరుడు ఛత్రపతి శివాజీ మొఘల్ సామ్రాజ్యవాదులను ఎదురించి విదేశీ ముష్కరుల దుష్టపాలన నుండి ప్రజలకు విముక్తి కల్పించారని కొనియాడారు. హిందూ ధర్మపరీరక్షణకు ఆయన ఎంతోగానో కృషి చేసారని అన్నారు. శివాజీ తన జీవితంలో పరమతసహనం, స్త్రీలపట్ల గౌరవం కలిగి ఉండేలా శివాజీ తల్లి జిజియాభాయ్ నుండి నేర్చుకుని భారతీయులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.

1674 జూన్ 6న (జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి) రాయఘడ్ కోటాలో వేదపఠనాల మధ్య శివాజీని క్షత్రియ రాజులందరికీ అధిపతిగా కీర్తిస్తూ 'ఛత్రపతి' అని బిరుదును ప్రదానం చేశారు. ఛత్రపతి బిరుదుగాంచి హిందూ పాదుషాహీ సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసి చక్రవర్తి అయిన శివాజీ మహరాజ్ పట్టాభిషిక్తుడైన జ్యేష్ఠశుద్ధ త్రయోదశినాడు హిందూసామ్రాజ్య దినోత్సవమును జరుపుకుంటారని రవీంద్ర ఈ సందర్భంగా తెలియజేశారు. యుద్ధతంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్రగణ్యుడని, మంత్రిమండలి, విదేశాంగవిధానం, పటిష్ఠమయిన గూఢచారి వ్యవస్థ ఏర్పాటు చేసి, ప్రజల కోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి, వ్యక్తిగత విలాసాలకు ఎటువంటి వ్యయం చేయక ప్రజల సంక్షేమం కోసమే పాటుపడుతూ నిస్వార్థంగా ప్రజలకు సేవచేయడం, తాను చేస్తున్నపని పట్ల అంకితభావం, మచ్చలేని వ్యక్తిత్వం ఆయన ప్రతిష్టను చరిత్ర పుటలలో అజరామరం చేశాయని తెలిపారు. ఈకార్యక్రమంలోప్రసాద్ %ూచీ% కొప్పిశెట్టి, దానేష్, సుమన్ నర్సాపురపు పాల్గొన్నారు.

## 72వవార్డు పరిధిలో

# మాస్కులు... శానిటైజర్.. పంపిణీ



గాజువాక : నియోజకవర్గంలోని 72వార్డు పరిధిలో ఉన్న చిన్న గంట్యాడ, ఈపిడిసిఎల్ ఆఫీస్ వద్ద కన్స్యూమర్ రైట్ గాజువాక కన్వీనర్, గాజువాక బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, మరియు నేషనల్ ఫర్ సోషల్ జస్టిస్ ఓబీసీ యూత్ వింగ్ విశాఖ జిల్లా అధ్యక్షులు జాగరపు శ్రీను ఆధ్వర్యంలో ఏఈ రిషికేశ్ చేతుల మీదగా మాస్కులు, శానిటైజర్ పంపిణి చేపట్టారు. గురువారం చిన్న గంట్యాడ ఈపీడీసీఎల్ ఆఫీస్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జాగరపు శ్రీను మాట్లాడుతూ కొరోనా వైరస్ సోకకుండా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు . లాక్ డౌన్ సమయంలో ప్రజలెవ్వరూ ఎటువంటి అనారోగ్యం పడకూడదని కోరారు. గంట్యాడ ఏఈ రిషికేష్ ,లైన్ ఇన్స్పెక్టర్ బుద్ధ శీను చేతుల మీదగా స్టాఫ్ కి మాస్కులు , శానిటైజర్ లు పంపిణి చేసినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో షణ్ముఖ రావు, శ్రీను లైన్మెన్ రామారావు , మదీనా తదితరులు పాల్గొన్నారు.

# కొత్తమ్మతల్లి గుడి వద్ద మోటార్‌సైకిల్ లారీ ఢీ

## ముగ్గురకు తీవ్ర గాయాలు





అనంతగిరి : అనంతగిరి మండలంలోని కాశీపట్నం పంచాయతీ కొత్తిమ్మ తల్లి గుడి సమీపంలో ని మలుపు వద్ద లారీ బైక్ ఢీ కొన్న సంఘటనలో ముగ్గురు వ్యక్తులకు తీవ్రగాయాలు అయినవి. ముగ్గురి వ్యక్తు లకు కాళ్ళు విరిగి పోయాయి, వీరిని శృంగవరపుకోట ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకు వెల్లారు, గాయపడినవారు కొత్తూరు పంచాయతీ కు చెందినవారు,

# ఉపాధి కూలీలకు పని చేసిన వారం రోజుల్లో పే స్లిప్ ఇవ్వాలి



కోటఉరట్ల : మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పని చేస్తున్న ఉపాధి కూలీలకు పని చేసినవారం రోజుల్లోనే పే స్లిప్ ఇవ్వాలని. 200 రోజులు పనికల్పించాలని రూ:300లు ఇవ్వాలని కరోనా కారణంగా పనిలేని 3 నెలల కూలీలకు నెలకు రూ:7500లు 50కేజిలు. బియ్యం ఇవ్వాలని 16రకాల నిత్యావసర సరకులు రేషన్ షాపుల ద్వారా ఇవ్వాలని పనిలో యంత్రాలు వాడకూడదంటూ తదితర డిమాండ్ చేస్తూ

ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పెంటకోట వెంకటస్వామి మండల కార్యదర్శి గజ్జలపు డేవిడ్ రాజుల ఆధ్వర్యంలో గురువారం కోటవురట్ల మండల పరిషత్ ఆఫీసు దగ్గర ధర్నా చేయడం జరిగింది.

అనంతరం ఎంపి.డి.ఓ సువర్ణ రాజుకి మెమోరండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.అర్జున్ చిన్నమ్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు 200 రోజులు కొనసాగించాలి

## సిఐటియు ఐద్వా ఆధ్వర్యంలో ఎంపీడీవోకి మెమోరాండం



పెద్దాపురం : కరోనా నేపథ్యంలో లాక్ డౌన్ వల్ల ఉపాధి కోల్పోయిన వ్యవసాయ కార్మికులు 3 నెలల పాటు నెలకు రూ. 7500/- నగదు. 200 రోజులు ఉపాధి హామీ పని రూ. 600/-లు వేతనం, ఉచితంగా రేషన్ అందించాలని కోరుతూ సిఐటియు, ఐద్వా ఆధ్వర్యంలో పెద్దాపురం మండల అభివృద్ధి అధికారి వారికి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు డి.క్రాంతి కుమార్ మాట్లాడుతూ కరోనా మహమ్మారి వల్ల వ్యవసాయ కార్మికుల బతుకులు చిన్నా భిన్నం అయ్యాయని, కేంద్ర ప్రభుత్వం ఏక పక్షంగా ప్రకటించిన లాక్ డౌన్ వల్ల దేశ వ్యాప్తంగా సుమారు 10 కోట్లమంది వలస కార్మికులు నరక యాతన అనుభవించారన్నారు. ఇంత జరిగినా పేదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసింది నామ మాత్రమే అన్నారు. ప్రస్తుతం వలస కార్మికులు తిరిగి సొంత గ్రామాలకు చేరుకోవడంతో వ్యవసాయ పనులు లేక ఉపాధిహామీ పనులు అందరికీ కావాల్సినన్ని రోజులు కల్పించకపోవడం వల్ల పేదలు పస్తులతో జీవించాల్సి వస్తుంది అన్నారు. ఈ నేపథ్యంలో పేదలను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదేనన్నారు.

కాబట్టి తక్షణమే ఈ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. ప్రతి కుటుంబానికి 3 నెలల పాటు నెలకు రూ. 7500/-లు నగదు, 50 కేజీల బియ్యం, వంట సరుకులు ఉచితంగా ఇవ్వాలని, జాబ్ కార్డులు లేని వారందరికి కార్డులు ఇచ్చి కుటుంబానికి 200 పని దినాలు, రూ. 600/-లు వేతనం ఇవ్వాలన్నారు.

వారం వారం పేస్లిప్, వేతనాలు చెల్లించాలని, పని ప్రదేశాలలో సౌకర్యాలు, పనిముట్లు ఇవ్వాలని, యంత్రాలను, మెటీరియల్ ను పూర్తిగా నిషేధించి కూలీలు చేయగలిగే పనులు ఇవ్వాలని డిమాండ్ చేసారు. మేట్లకు రూ. 5/- ల పారితోషికం పెంచాలని, పని ప్రదేశాలలో ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి రూ. 25 లక్షలు ఎక్స్ గ్రేషియో చెల్లించాలని, గాయాలైన వారికి మెరగైన వైద్యం, తగిన పరిహారం చెల్లించాలని, క్షేత్ర స్థాయి సిబ్బందిపై రాజకీయ వేధింపులు అరికట్టాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు, సిరపురపు శ్రీనివాస్, ఐద్వా కార్యదర్శి కూనిరెడ్డి అరుణ, రొంగల సుబ్బలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో

# ఈ-సర్వీసెస్‌పై శిక్షణ



శిక్షణ ఇస్తున్న దృశ్యం

గొలుగొండ : ఈ- సర్వీసెస్‌పై గురువారం గొలుగొండ ఎంపిడిఒ కార్యాలయంలో ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ డేవిడ్‌రాజులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ఈ యాప్ ద్వారానే జరుగు తాయన్నారు.

ఈ కార్యక్రమంలో ఏవో రామచంద్రనాయుడు, ఈఓపిఆర్‌డి లాలం సీతయ్య పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

# మార్పులు... తప్పవా...?

## - అభ్యర్థులు మార్పులపై కొండంత ఆశతో రెబల్ అభ్యర్థులు...!!
## - పశ్చిమ వైకాపా అభ్యర్థులందరికీ 'బి-ఫారం' ఇచ్చేశాము : పశ్చిమ వైకాపానేత మళ్ళా
## - పశ్చిమ తెదేపా అభ్యర్థిలెవరికీ 'బి-ఫాం' ఇవ్వలేదు : పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు

గాజువాక: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్థానిక సంస్థల ఎన్నికలు కరోన పుణ్యమా... అంటూ వాయిదా పడిన సంఘతి తెలిసిందే. మహా విశాఖ నగర పాలక సంస్థ ఎన్నికలను మార్చి 23వ తేదీన నిర్వహించి,27న ఫలితాలు ప్రకటించాలన్న ఎన్నికల కమీషనర్ ఆదేశాలు కరోనా పరిణామాలతో వాయిదాపడింది. విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో అప్పటికే అధికారపార్టైన వైకాపా, విపక్షాలైన తెదేపా, భజపా, జనసేన, సిపిఐ, సిపియం తదితర పార్టీలు అభ్యర్థులను ప్రకటించేసాయి....భీ ఫాంలు కూడా అందజేసినట్లు ఆపార్టీ పెద్దలు చెబుతున్నారు. 'తాంబూలం ఇచ్చాం తన్నుకు చావండి అన్న చందాన ' పశ్చిమ నియోజకవర్గంలో వార్డు కార్పోరేటర్ అభ్యర్థులుగా ప్రకటించిన తెదేపా ఒకరిద్దరకు తప్ప చాలామంది అభ్యర్థులకు భి-ఫాం అందజేయకపోవడంతో ఆ పార్టీలో గందరగోళం నెలకొంది. దీంతో ఆపార్టీలోని కొన్ని వార్డులలో రెబల్స్‌గా బరిలో ఉన్న అభ్యర్థులు మార్పులు జరుగుతాయనే ఆశతో తామే పార్టీ అభ్యర్థులంటూ చాపక్రింద నీరులా తమ కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నారు. దీంతో అధికారకంగా ప్రకటించిన తెదేపా అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు. ఈ బెడద మిగిలిన పార్టీలకు పెద్దగా లేకపోయినా...తెదేపాకు మాత్రం పెద్ద సవాల్ గా మారింది. రెబల్స్‌గా బరిలో దిగిన అభ్యర్థులు తమకే సీటు కేటాయిస్తారని నినాదంతో వార్డులలో తనదైనశైలితో ఓటర్లకు దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసుకుంటున్నారు. దీంతో అధికారంగా ప్రకటించిన అభ్యర్థులకు ముందు గొయ్యి వెనుక నుయ్యి అన్నట్లు తయారైంది. లక్షలు పోసి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న తమకు చివర దశలో ఏదైనా జరిగితే మా పరిస్థితి ఏంటని సన్నిహితుల వద్ద వాపోతున్నట్లు సమాచారం. తెదేపాలో ఎవరికివారు పార్టీ జెండాలను పట్టుకొని కండువలు వేసుకొని ఓటర్లను ఆకట్టుకునేందుకు పోటా...పోటీగా కార్యక్రమాలను చేపట్టడంతో ఓటర్లు కూడా పార్టీ అభ్యర్థో ఎవరో గుర్తించలేక తికమక పడుతున్నారు. పార్టీ కేడర్ కూడా ఏటూ తేల్చుకోలేని పరిస్థితి. తామేమి తక్కువకాదు అన్నట్లు ఇండిపెండెంట్లు కూడా సమరానికి ' సై' అంటున్నారు. పార్టీ టికెట్టు కేటాయించిన అభ్యర్థి, బరిలో దిగిన రెబల్స్ మధ్య వివాదాలు తమ గెలుపుకు కలిసివస్తుందని ఇండిపెండెంట్లు 'గోతికాడ గుంటనక్కలా' కాచుకుకూర్చున్నారు. అయితే ఇదంతా బహిరంగ రహస్యం. గణబాబు తమఅభ్యర్థులకు పూర్తి క్లారిటీ ఇవ్వకపోవడం, రెబల్స్‌ను బుజ్జగించే చర్యలు చేపట్టకపోవడంవలనే పశ్చిమ తెదేపా అభ్యర్థులలో గందరగోళ పరిస్థితి నెలకొందని రాజకీయ విశ్లేషకుల వాదన. పైగా రెబల్స్ చేపడుతున్న కార్యక్రమాలకు పార్టీలోని కొంత కేడర్ హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. ప్రధానంగా పారిశ్రామిక ప్రాంతం పశ్చిమ నియోజకవర్గం జోన్-4లోని జీవీయంసీ 58,59,60,61,62,63 వార్డులలో తెదేపా పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. 61వ వార్డులో తెదేపా ప్రకటించిన కార్పోరేటర్ అభ్యర్థి సర్వసిద్ధి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో చేపట్టిన పార్టీ కార్యక్రమాలకు గణబాబు హాజరు అవుతుంటే, ఆదేవార్డులో రెబల్స్‌గా బరి లో ఉన్న అభ్యర్థులకు కొంతమంది పార్టీ నాయకులు, వార్డు టియన్‌టియుసికి చెందిన నాయకులు కొమ్ముకాయడం దేనికి సాంకేతమో అర్థం కాక పార్టీలోనే కొంతమంది శ్రేణులు గుసగుసలాడుకుంటున్నారు. ఇక 58వ వార్డులో కూడా ఇదే పరిస్థితి. టికెట్టు కేటాయించిన అభ్యర్థి కోరాడ మణిరత్నంకు మద్దతుగా నిలవవలసిన తెదేపా శ్రేణులు రెబల్‌గా బరిలో ఉన్న మాజీ కార్పోరేటర్, దివంగత నేత శీరం పైడిరాజు సతీమణి ఉమామహేశ్వరి వెంట తిరుగుతుంటే కోరాడ మణిరత్నంకు మొండిచెయ్యి తప్పదనే వాదన బలంగా వినబడుతుంది. ఇక 59వ వార్డు తెదేపా కార్పోరేటర్ అభ్యర్థినిగా పార్టీ ప్రకటించిన లాలం లావణ్య పై వ్యతిరేకతతో, అదే పార్టీకి చెందిన రెబల్ అభ్యర్థి రేవళ్ళ సతీమణి వెనుక కొంతమంది పార్టీ శ్రేణులు పాల్గొనడంపై మార్పు తప్పదనే వాదన వినిపిస్తుంది. ఇక 62వ వార్డులో ఎమ్మెల్యే గణబాబు ప్రియశిష్యుడు జోజిబాబుపై క్లారిటీ ఉన్న 40వ, 63వ వార్డులలో తెదేపా ప్రకటించిన కార్పోరేటర్ అభ్యర్థులపై ఉన్న వ్యతిరేకత వెన్నుపోట్లు ద్వారా బయటపడడం ఖాయమనలే ప్రచారం జోరుగా సాగుతుంది.

ఈ గందరగోళానికి తెర దింపాలంటే తెదేపా అధిష్ఠానం సరైన నిర్ణయం తీసుకోవాలని, రెబల్స్‌ను బుజ్జగించే కార్యక్రమాలను చేపట్టాలని, ప్రకటించిన అభ్యర్థులే తుది జాబితా అని ఖరాఖండిగా చెప్పవలసిన అవసరం ఉందని పార్టీలోని కొంతమంది సీనియర్ నాయకులు, పార్టీ సానుభూతి పరులు, అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

అభ్యర్థి ఎవరో తెలియక ఓటర్లు అయోయంలో పడితే విజయావకాశాలు దెబ్బతింటాయని, చివర నిముషంలో ఆకులు పట్టుకున్న ఫలితం ఉండదని రాజకీయ విశ్లేషకుల సూచిస్తున్నారు. అయితే దీనిపై అటు తెదేపా ఎమ్మెల్యే గణబాబను, వైకాపా ఇంచార్జ్ మళ్ళ విజయప్రసాద్‌ను వివరణ కోరగా......



### పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే గణబాబు మాటల్లో...

ప్రస్తుతం ఎన్నికలుగురించి మాట్లాడుకునే సందర్భం లేదని, దేశంలో కరోనా విజృంబిస్తున్న వేళ మరో మూడు, నాలుగు నెలలు వరకు ఎన్నికల జరిగే అవకాశం లేదని, మళ్ళీ ఎన్నికల కమీషన్ ఎన్నికల పక్రియ మొదలు పెడితే అప్పటి పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటామని, ఇప్పటికైతే పశ్చిమ నియోజకవర్గంలోని ప్రకటించిన ఒకరిద్దరికి తప్ప ఎవ్వరికీ తాము భి-ఫాం లు ఇవ్వలేదని తేల్చి చెప్పారు. భీ-ఫాం ఇచ్చే అధికారం తమ చేతిలో లేదని జిల్లా పార్టీ అధ్యక్షుడు వాసుపల్లి గణేష్‌కుమార్ చేతిలో ఉందని అన్నారు.

### పశ్చిమ వైకాపా కన్వీనర్ మళ్ళా విజయప్రసాద్ మాటలలో...

విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో బరిలో ఉన్న కార్పోరేటర్ అభ్యర్థులకు బి.ఫారంలు అందజేసామని, వారే అభ్యర్థులని ఇందులో ఎటువంటి సందేహం లేదన్నారు. ఇప్పుడు దానికోసం చర్చించుకోవలసిన అవసరం లేదని అన్నారు. తమ పార్టీ అభ్యర్థులకు రెబల్స్ బెడద పెద్దగా లేదని ఉన్న వాటిని గుర్తించి బుజ్జగింపులకు చర్యలు చేపడతామని, ప్రకటించిన అభ్యర్థులే తుది అభ్యర్థులు అని తేల్చి చెప్పారు.



## జలమయమైన యానాం రోడ్లు



యానాం : రోహిణి గాల్పులతో సతమతమవుతున్న యానాం ప్రజలకు గురువారం ఉదయం కురిసిన వర్షం వేసవి తాపం నుండి ఉపశమనం మిచ్చింది .ఈ వర్షంతో యానాం ప్రధాన రోడ్లన్నీ యు జలమయమై వరదను తలపించాయి .ప్రధానంగా పిల్ల రాయ వీధి ,కె జంక్షన్ ,స్టేట్ బ్యాంక్ రోడ్డు తదితర ప్రధాన రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ మట్టి ,చెత్తతో కోరిక పోవడంతో వర్షం నీరు డ్రైనేజీ ల ద్వారా వెళ్ళడానికి వీలు లేకపోవడంతో వర్షం నీరు రోడ్లపై స్తంభించి వరదను తలపించింది .మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బంది డ్రైనేజీ లో పూడుకుపోయిన పూడికలు తీయక పోవడంతో ఈ దుస్థితి ఏర్పడిందని ఆ ప్రాంత ప్రజలు అంటున్నారు .కావున సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి డ్రైనేజీ లో గల పూడిక లను తొలగించాలని కోరుతున్నారు.

## ఇళ్ల స్థలాల లబ్ధిదారుల సంఖ్య పెంచండి



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం జూలై 8వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు సంఖ్య పెంచాలని స్థానిక వైసిపి నాయకులు ఆర్డీవో ను కోరారు.ఈ మేరకు అర్హులైన లబ్ధిదారులను మాత్రమే ఉంచే నిమిత్తం దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య కుదించే క్రమంలో గ్రామంలో దర్యాప్తు చేయడానికి వచ్చిన ఆర్డీవో మల్లిబాబు ను కలిసి విన్నవించారు.గతంలో 1987 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం మంజూరు చేసిన పేదల గృహ నిర్మాణ పథకం లో కేటాయించిన కాలనీ గృహాలు తప్ప,ఇప్పటి వరకు పేదలకు ఇండ్ల స్థలాల కేటాయింపు జరగలేదన్నారు.అలాగే 33 సంవత్సరాల కాలంలో అన్నవరం గ్రామం జనాభా మూడింతలు పెరిగిన దృష్ట్యా ఇళ్ళ స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి గృహ నిర్మాణానికి అవసరమైన ఇళ్ల స్థలాలకు ప్రభుత్వానికి సిఫార్సు చేయవలసిందిగా ఆర్డీవో ను కోరారు.ఈ సందర్భంగా ఆర్డీవో ను కలిసిన వైసీపీ నాయకులు కొండపల్లి. అప్పారావు,దారా.వెంకట రమణ,బొబ్బిలి.వెంకన్న తదితరులు ఉన్నారు.

**మొగలిపురం లో పిడుగు పడి గాయపడిన వారిని కెజిహెచ్‌కి వెళ్ళి పరామర్శించి, అనంతరం మొగలిపురం వెళ్ళి పిడుగుపడి మృతి చెందిన (బయలాపూడి చెల్లయ్యమ్మ(59) కుటుంబ సభ్యులను పరామర్శించిచిన పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్**



### బేవరేజెస్ కార్పొరేషన్ వైన్ షాపులో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది కి

# ఉద్యోగ భద్రత కల్పించండి

- యూనియన్ రాష్ట్ర కన్వీనర్ టి.మధు పిలుపు
- నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందజేత
- 10 నుండి ముఖ్యమంత్రి కి మా సమస్యలు తెలియజేస్తూ పోస్టుకార్డు ఉద్యమం
- లక్డౌన్ ఎత్తివేసిన తర్వాత ఛలో విజయవాడకు పిలుపు
- విశాఖపట్నం జిల్లా అధ్యక్షులుగా ఏ.గౌరీ ప్రసాద్ ఎన్నిక




విశాఖపట్నం : ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బెవరేజిస్ కార్పరేషన్ వైన్ షాపుల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, వారి సమస్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బెవరేజిస్ కార్పొరేషన్ అవుట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ టి మధు పిలుపునిచ్చారు. గురువారం ఉదయం స్థానిక డైమండ్ పార్క్ సమీపంలో యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం ఏ. గౌరీ ప్రసాద్ అధ్యక్షతన జరిగింది.

దీనికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మధు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ మద్య నిషేధం లో భాగంగా ఏడాదికి ఒకసారి షాపులను తగ్గించుకుంటూ వస్తుందని ముందుగా 20 శాతం ఇప్పుడు 13 శాతం తగ్గించుకుంటూ వస్తున్నారని కానీ ఆ షాప్ లలో పనిచేస్తున్న సిబ్బంది కి మా ఉద్యోగ భద్రత ఏమిటనే సందిగ్ధంలో ఉన్నారనే ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారు గ్రహించాలన్నారు.

2019నవంబరు నెలలో యూనియన్ ముఖ్యమంత్రి గారికి కలిసి ఈ విషయాన్ని తెలియజేశామని ఆయనఅన్నారు. ఏ ఒక్కరికి ఉపాధి పోదని , నేను ఉన్నాను అని చెప్పారని కానీ నేడు షాప్ లలో పనిచేస్తున్న సిబ్బంది ఉద్యోగాలు పోతాయని భయం ఆందోళనలో సిబ్బంది ఉన్నారని మధు అన్నారు .ముఖ్యంగా విశాఖపట్నం జిల్లాలో 45 షాపులు పోతున్నాయని మరి దీంట్లో పనిచేస్తున్న ఉద్యోగులు వారందరూ రోడ్డున పడతారని ఆయన తెలియజేశారు. అనేక పోస్ట్ గ్రాడ్యుయేషన్, ఇంజనీరింగ్ ,ఉన్నత చదువులు ఉన్న యువత దీంట్లో ఉద్యోగులుగా పనిచేస్తున్నారని కానీ నేడు ఆ ధైర్యం లేకుండా ఉన్నారని అని తెలియజేశారు .ప్రతి ఏడాది ఉద్యోగాలు పోతుంటే కొత్తగా ఉద్యోగాలు ఎవరు ఇస్తారని ఆయన ప్రశ్నించారు? ఒక పక్క ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తున్నాను అని చెప్పి ఏ ఒక్కరిని ఉద్యోగం నుండి తొలగించమని చెప్తూ నేడు తొలగించలని ఆలోచిస్తుంటే సిబ్బంది భయం గా ఉన్నారని ఆయన తెలియజేశారు.

కావున షాపులు తొలగిస్తే దాంట్లో పనిచేస్తున్న సిబ్బందికి వెంటనే ఇతర ప్రభుత్వ సంస్థలు లలో ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు . జీతాలు ప్రైవేట్ ఏజన్సీ కి అప్పగించడంతో జీతాలు ఆలస్యంగా అందుతున్నాయని ఆయన తెలియజేశారు. ఏజెన్సీ ద్వారా కాకుండా రాష్ట్ర ప్రభుత్వం నేరుగా జీతాలు బ్యాంక్ అకౌంట్ లోకి పడే విధంగా ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు.

ఇప్పటికీ విశాఖపట్నం జిల్లాలో సిబ్బందికి ఈ ఎస్ ఐ కార్డు లు ఇవ్వలేదని ,పీఎఫ్ అకౌంట్ నెంబర్ కూడా చెప్పలేదని కానీ నెల నెల వీటికి మాత్రం జీతం కట్ అవుతుందని దీనిపై స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం నగరంలో బహుదూరం పాటిస్తూ ప్రదర్శన నిర్వహించారు.

నూతన కమిటీ

ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బేవర్స్ కార్పొరేషన్ అవుట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ విశాఖపట్నం జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది అధ్యక్షులుగా ఏ గౌరీ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా వాసుపల్లి రాజు, జి ప్రశాంత్ ,ప్రధాన కార్యదర్శిగా ఎస్ .గిరీష్ కుమార్ , సహాయ కార్యదర్శి గా ఎస్ రమేష్, ఎం నాగేంద్ర కోశాధికారిగా కే సతీష్ కమిటీ సభ్యులుగా కే శివ శ్యామ్ సుందర్, వెంకటరమణ, శ్రీనివాస్ రెడ్డి, జూఅప్పలరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు వీరిని రాష్ట్ర నాయకులు మధు అభినందించారు.

# 30మంది యువత టీడీపీలో చేరిక



విశాఖపట్నం : విశాఖ టీడీపీ ఎన్టీఆర్ భవన్ కార్యాలయంలో విశాఖ టీడీపీ అర్బన్ జిల్లా అధ్యక్షులు మరియు దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ సమక్షంలో 34వార్డ్ కార్పోరేటర్ అభ్యర్థి పుక్కళ్ళ రాజేశ్వరి సీనియర్ నాయకుడు పుక్కళ్ళ అప్పన్న ఆధ్వర్యంలో అట్చియమ్మ పేట, అంబేద్కర్ కాలనీ, కొబ్బరితోట, లక్ష్మీదేవి పేట, భూపేష్ నగర్ ఏరియా లకు చెందిన వైస్సార్ సీపీ కార్యకర్తలు కార్తిక్ రెడ్డి , ఏం. పైడిరాజు, యెల్లా రావు, జనసేన నాయకులు విజయ్, ప్రసాద్, శ్రావణ్, సీపీఐ నాయకులు గంగ ఎర్రయ్య, కె.సురేష్, కె.పైడిరాజు, మరియు సీపీఐ, వైస్సార్సీపీ జనసేన కార్యకర్తలు, 30 మంది యువత తదితరులు చేరారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ కార్యకర్తలు దాశాన సత్యనారాయణ, ఎన్టీఆర్ రాజు, బొడ్డు సత్తిరాజు, వై.వి.రాజు, గరికిన ధనరాజు, మైలపిల్లి సత్తిరాజు, ఈశ్వర రావు, లక్ష్మణ, రామారావు, నీల రాజు, బుజ్జి, వేణు, శశి, బూత్ ప్రెసిడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ అధ్యధిక మెజార్టి టీడీపీ అభ్యర్థి ని గెలిపించుకొంటాం అని ప్రతిజ్ఞ చేశారు.

## వార్డు సచివాలయాల సేవలపై తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్(డి) కీర్తి చేకూరి



పెద్దాపురం : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలు సక్రమంగా నిర్వహించడానికి వార్డు సచివాలయ, వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసిందని జెసి(డి) కీర్తి చేకూరి తెలిపారు. బుధవారం పెద్దాపురం స్థానిక రామారావు పేట 14,15 వార్డులకు సంబంధించి 8 వ వార్డు సచివాలయాన్ని ఆమె ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో మున్సిపల్ పరిధిలో గల సేవలను ఆరా తీశారు. వీటిలో ప్రాపర్టీ ట్యాక్స్, వాటర్, అడ్వర్టైజ్ మెంట్, వాణిజ్యపరమైన ట్యాక్స్ లు,వివాహాల రిజిస్ట్రేషన్, పట్టణంలో ఉన్న పార్కులు, బర్త్ మరియు డెత్ సర్టిఫికెట్లు, కొత్తరేషన్ కార్డులు, పింఛన్లకు సంబంధించిన దరఖాస్తులు, త్రాగు నీరు తదితర అంశాలపై వార్డు సచివాలయ సెక్రటరీ, మున్సిపల్ అధికారులను సంబంధిత శాఖల ఉద్యోగులను ఆమె అడిగి తెలుసుకున్నారు.

ముందుగా వార్డు సచివాలయం జాబ్ చార్ట్ ను ఆమె పరిశీలించారు. అదేవిధంగా వాలంటీర్లు అందిస్తున్న సేవలపై ఆమె ఆరా తీశారు. తరచూ సచివాలయాలను తనిఖీ చేయడం జరుగుతుందని, పూర్తి స్థాయిలో వార్డు సచివాలయా ఉద్యోగులు, వాలంటీర్లు పని చేయవలసి ఉంటుందని జేసీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ ఆదినారాయణ రావు, మున్సిపల్ మేనేజర్ నాగేశ్వరరావు సిటి శానిటేషన్ ఇన్స్పెక్టర్ డేవిడ్ రాజు టీపీఎస్ ఉమామహేశ్వరరావు మున్సిపల్ ఆర్ఐ రంగ మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు లక్ష్మీ బ్రహ్మాజీ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన కె.కె.రాజు



అక్కయ్యపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గురువారం ప్రగతి భారత్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 14వార్డు ఆటో డ్రైవర్లకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వ యకర్త కె.కె రాజు ఈ కార్యక్రమంలో 14వార్డు అభ్యర్థి కె.అనిల్ కుమార్ రాజు ,పైడి రమణ, జగన్నాధ రెడ్డి,స్వరూప్, బల్లా శ్రీను,ఆదిరెడ్డి అప్పారావు, కె.సత్యనారాయణ, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



*విశాఖ ఉత్తర నియోజకవర్గం 44వార్డు అక్కయ్యపాలెం 80ఫీట్ రోడ్డు, వార్డు ఆఫీసులో ప్రగతి భారత్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 44వార్డు ఆటో డ్రైవర్లకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ లాక్‌డౌన్ కారణంగా ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు ప్రగతి ఫౌండేషన్ అండగా ఉండటం చాలా అభినందనీయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో 44వార్డు అభ్యర్థి బానాల శ్రీను, తరుణ్, గోపి, అబిద్, మురళీ, కన్నప్పుడు, బషీర్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.*

## 26న నూతన పారిశ్రామిక విధానం ఖరారు..



విజయవాడ: ఈ నెల 26న నూతన పారిశ్రామిక విధానాన్ని ఖరారు చేస్తామని పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన నేతృత్వంలో ఇండస్ట్రియల్ టాస్క్‌ఫోర్స్ భేటీ జరిగింది. ఈ సమావేశంలో నూతన పారిశ్రామిక పాలసీ పై చర్చించారు. నాలుగు రంగాల్లో ప్రాధాన్యం ఇచ్చేలా పాలసీ రూపొందిస్తామని తెలిపారు. పరిశ్రమలకు 30 రోజుల్లో అనుమతులు ఇచ్చే విధానం తీసుకువస్తామని మంత్రి పేర్కొన్నారు. పరిశ్రమలకు స్థలం, వాటర్, పవర్, స్కిల్ మ్యాన్ పవర్ కూడా అందిస్తామని చెప్పారు.

రాష్ట్రంలో అన్ని వనరులను సమర్థవంతంగా వినియోగిస్తామని తెలిపారు. ఎలాంటి అవినీతికి ఆస్కారం లేని పారిశ్రామిక పాలసీ ని తీసుకొస్తున్నామని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగంలో పెట్టుబడులు, ఉద్యోగాల తో పాటు పర్యావరణానికి ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. పర్యావరణానికి హాని చేసే పరిశ్రమలకు అనుమతులు ఇవ్వొద్దని సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారని మంత్రి గౌతమ్‌రెడ్డి పేర్కొన్నారు.



*విశాఖ ఉత్తర నియోజకవర్గం నుండి పలువురు ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం ఇచ్చిన చెక్కులను జిల్లా కలెక్టర్ కు అందజేసిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రభుత్వ విప్ బూడి ముత్యాల నాయుడు , గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి విఎంఆర్‌డిఎ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు తదితరులు.*

## ఏపీలో కొత్తగా 98 పాజిటివ్ కేసులు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో కరోనా కేసులు మెల్లమెల్లగా అధికమవుతున్నాయి. గడిచిన 24 గంటల్లో (బుధవారం ఉదయం 9 గంటల నుంచి గురువారం ఉదయం 9 గంటల వరకు) 9,986 కరోనా పరీక్షలు నిర్వహించగా 98 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. 29 మంది వైరస్ నుంచి కోలుకొని డిశ్చార్జి అయ్యారు. నిన్న ఒక్క రోజు కోవిడ్ వల్ల గుంటూరు, కృష్ణా, కర్నూలులో ఒక్కొక్కరు చొప్పున మరణించారు. రాష్ట్రంలో కొత్తగా నమోదైన కేసుల్లో నెల్లూరులో 19 మంది కోయంబేడు(తమిళనాడు) నుంచి వచ్చిన వారు ఉన్నారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ హెల్త్ బులిటెన్ విడుదల చేసింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు 3,377 పాజిటివ్ కేసులు నమోదవ్వగా 2,273 మంది కోలుకున్నారు. మొత్తం మృతుల సంఖ్య 71కు చేరగా, ప్రస్తుతం 1,033 మంది వివిధ కోవిడ్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

# జిల్లాలో 15 వేల 252మందికి వైఎస్ఆర్ వాహన మిత్ర

### - చెక్కును అందజేసిన ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి



విజయనగరం : ఆటో రిక్షా , మాక్సి క్యాబ్ , డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వాహన యజమానులకు ఇచ్చే వై.ఎస్.ఆర్. వాహన మిత్ర రెండవ విడత ఆర్థిక సహాయం క్రింద జిల్లాలో 15 వేల 252మందికి లబ్ది చేకూరింది. గురువారం రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ పథకాన్ని ప్రారంభించగా జిల్లాల నుండి మంత్రులు, శాసన సభ్యులు, కలెక్టర్ లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక్క బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాలలో 10 వేల రూపాయల చొప్పున జమ చేసారు. విజయనగరం నుండి ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి, పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్ర శేఖర్, జిల్లా కలెక్టర్ డా. హరి జవహర్ లాల్ , శాసన సభ్యులు కోలగట్ల వీరభద్ర స్వామి, బడ్డుకొండ అప్పల నాయుడు, బొత్స అప్పలనరసయ్య, అలజంగి జోగారావు, , శంబంగి చిన అప్పల నాయుడు తదితరులు హాజరై లబ్ది దారులకు రూ. 15 కోట్ల 25 లక్షల 30 వేల విలువైన చెక్కును అందజేసారు.

ఈ సమావేశం లో సంయుక్త కలెక్టర్ జి.సి.కిషోర్ కుమార్, సహాయ కలెక్టర్ కే.సింహాచలం, రవాణా ఉప కమీషనర్ శ్రీదేవి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు. విజయనగరం ఆటో అసోసియేషన్, టాటా మేజిక్ అసోసియేషన్ ఆటో యూనియన్ నాయకులు , లబ్ది దారులు హాజరై గత ఏడాది అక్టోబర్ లో ఈ సహాయాన్ని అందించారని, ఈ ఏడాది కరోనా దృష్ట్యా నాలుగు నెలల ముందే ఆర్థిక సహాయాన్ని అందించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేసారు. లాక్ డౌన్ వలన ఆదాయం లేక కష్టాల్లో ఉన్న తమకు ఈ ఆర్థిక సహాయం ఎంతగానో ఆసరా అవుతుందని హర్షం వ్యక్తం చేసారు.

## చిదంబరానికి సుప్రీంకోర్టులో ఊరట



న్యూఢిల్లీ: మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఐఎన్ఎక్స్ మీడియా కేసులో చిదంబరం బెయిలుకు వ్యతిరేకంగా సీబీఐ వేసిన రివ్యూ పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం గురువారంనాడు కొట్టివేసింది. ఓపెన్ కోర్టులో రివ్యూ పిటిషన్‌ను విచారించాలన్న సీబీఐ వాదనను తోసిపుచ్చు తున్నామని, రివ్యూ పిటిషన్‌తో పాటు, సంబంధిత పత్రాలను కూలంకషంగా పరిశీలించిన తర్వాతే ఈ ఆదేశాలిచ్చామని న్యాయ వాదులు తమ ఉత్తర్వులో పేర్కొన్నారు. చిదంబరం దేశం విడిచి పారిపాయే అవకాశాలు న్నాయంటూ సీబీఐ చేసిన వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చుతూ గత అక్టోబర్ 22న ఆయనకు బెయిలు మంజూరు చేసింది. అనంతరం, ఇదే ఐఎన్ఎక్స్ మీడియా కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చేసిన వాదనను కూడా గత డిసెంబర్‌లో సుప్రీంకోర్టు తోసిపుచ్చుతూ ఆయనకు బెయిలు మంజూరు చేసింది. దర్యాప్తులో చిదంబరం పాల్గొంటున్నారని కోర్టు పేర్కొంటూ, చిందబరం ఇక ముందు కూడా దర్యాప్తునకు సహకరించాలని, కేసు విషయంలో మీడియాతో మాట్లాడరాదని, విదేశీ ప్రయాణాలు చేయరాదని, సాక్ష్యాలను తారుమారు చేయరాదని, సాక్షులను ప్రభావితం చేయరాదన్న షరతులపె బెయిలు మంజూరు చేసింది.

## మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్‌పై కేసు నమోదు

చండీగఢ్ : టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్‌పై హర్యానాలోని హిసార్ జిల్లా హన్సి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. యుజువేంద్ర చహల్‌ను కులం పేరుతో కించపరిచే వ్యాఖ్యలు చేసినందుకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కాగా దళిత హక్కుల కార్యకర్త, న్యాయవాది రజత్ కల్సాన్ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు యూవీపై కేసు నమోదు చేయాలంటూ హన్సీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## రాష్ట్రంలో కొత్తగా 16 వైద్య కళాశాలలు

### రాష్ట్ర డిప్యూటీ సీఎం మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని



శ్రీకాకుళం : రాష్ట్రంలో కొత్తగా 16 వైద్య కళాశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్(నాని) తెలిపారు. గురు వారం రాష్ట్ర రహదారులు,భవనాల శాఖ మంత్రి ధర్మాన క్రిష్ణదాస్ తో కలసి శ్రీకాకుళంలో ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అదనంగా 16 వైద్య కళాశాలలను ఏర్పాటు చేస్తున్నామని, వాటికి అనుబంధంగా 16 బోధన ఆసుపత్రులను కార్పోరేట్ స్థాయిలో నెలకొల్పడం జరుగుతుందని చెప్పారు. మౌళిక సదుపాయాలు లేని చోట మౌళిక సదుపాయాలు కల్పించాలని దృష్టి సారించామని అన్నారు. ప్రజా ఆరోగ్యం పట్ల ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని చెప్పారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య వ్యవస్థ గతంలో దిగజారిందని, ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి ఉన్నా పట్టించుకునే వ్యవస్థ ఉండేది కాదని అన్నారు. ఆరోగ్య వ్యవస్థను పటిష్ట పరచాలని ముఖ్య మంత్రి తన పాదయాత్రలో నిర్ణయించుకున్నారని మంత్రి చెప్పారు. ఆధునాతన సౌకర్యాలు కల్పించుటకు రూ.16 వేలు కోట్లను కేటాయించారని అన్నారు. ఆగస్టులో పనులకు టెండర్లు పిలుస్తామని మంత్రి చెప్పారు. వారం రోజుల్లో 9,700 పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తున్న దృష్ట్యా శ్రీకాకుళం వైద్య కళాశాల, ఆసుపత్రి అవసరాలను అందులో చేర్చాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య ఉప కేంద్రాల నుండి బోధన ఆసుపత్రుల వరకు అత్యాధునిక సౌకర్యాలు ఉండాలని ముఖ్య మంత్రి ఆశయమన్నారు. శ్రీకాకుళం ప్రభుత్వం సర్వజన ఆసుపత్రిలో రూ.60 కోట్లతో పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. వైద్య విద్యకు సంబందించిన సీట్లు పెరుగుదల, వసతి సదుపాయాలు, మెరుగుదలతో పాటు ప్రభుత్వ వైద్య కళాశాల, సర్వజన ఆసుపత్రిలో సౌకర్యాలను మెరుగుపరచాల్సి ఉందని ఆ మేరకు పూర్తి స్థాయిలో ప్రతిపాదనలు తయారు చేసి నాలుగు రోజుల్లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ ను సూచించినట్లు చెప్పారు. ప్రతిపాదనలు తక్షణం పరిశీలించాలని రాష్ట్ర వైద్య విద్యా శాఖ సంచాలకులను ఆదేశించారు. శ్రీకాకుళం వంటి ప్రాంతాల్లో పని చేయని వారికి పోస్టింగు ఇచ్చినా ఫలితం ఉండదని అందుకు తగిన ప్రభుత్వ విధానం తీసుకు వచ్చుటకు ప్రయత్నిస్తామని స్థానిక శాసన సభ్యులు ధర్మాన ప్రసాదరావు డిప్యూటేషన్లపై మంత్రి దృష్టికి తీసుకు వచ్చిన అంశంపై స్పందిస్తూ చెప్పారు. విశాఖపట్నంలో డిప్యుటేషన్ నియమించిన నెఫ్రాలజిస్టు డిప్యుటేషన్ ను రద్దు చేసామని చెప్పారు.

ఈసమావేశంలో రాష్ట్ర రహదారులు,భవనాల శాఖ మంత్రి ధర్మాన క్రిష్ణదాస్ , శాసన సభ్యులు ధర్మాన ప్రసాద రావు, కంబాల జోగులు, విశ్వాసరాయి కళావతి, డా.సీదిరి అప్పల రాజు, గొర్లె కిరణ్ కుమార్, డిసిసిబి ఛైర్మన్ పాలవలస విక్రాంత్, జిల్లా కలెక్టర్ జె నివాస్, వార్డు, గ్రామ పంచాయతీలు, అభివృద్ధి విభాగం జాయింట్ కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు , రాష్ట్ర వైద్య విద్యా సంచాలకులు డా.వెంకటేశ్వర్లు , ఏపివివిపి కమీషనర్ రామకృష్ణ, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.ఏ.కృష్ణ వేణి, ఎపిఎంఐడిసి పర్యవేక్షక ఇంజనీరు ఉమేష్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం.చెంచయ్య, జిజిహెచ్ పర్యవేక్షకులు డా.ఏ.కృష్ణ మూర్తి, డిసిహెచ్ఎస్ బి.సూర్యారావు,ఆరోగ్య శ్రీ సమన్వయ అధికారి డా.సాయిరామ్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు డా.బి.జగన్నాథ రావు, రామ్మోహన్ రావు., దువ్వాడ శ్రీనివాస్, పేరాడ తిలక్, తమ్మినేని చిరంజీవి నాగ్ తదితర అధికార అనధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి బీసీల పక్షపాతి

### • ఏడాది కాలంలోనే 90 శాతం హామీలు అమలు • ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి







విశాఖ సిటీ : బీసీలను పట్టించుకోని టీడీపీ పార్టీ నుండి బడుగులకు నేటికి విముక్తి కలిగిందని ఎమ్మెల్సీ జంగా కృష్ణ మూర్తి అన్నారు. చిన వాల్తేరు లోని వైకాపా బిసి కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి నిలుస్తారని కొనియాడారు. పదవీ బాధ్యతలు చేపట్టిన ఏడాది కాలంలోనే బీసీలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ రెడ్డిదేనని అన్నారు. 19308 కోట్లతో బడుగులకు సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్ అందిస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి బీసీల పక్షపాతని, మంత్రి వర్గంలో 60 శాతం బడుగులకు కేటాయించడంతో పాటు 50 శాతం నామినేటెడ్ పదవులను సైతం కేటాయించారని తెలిపారు. సచివాలయాలు ప్రవేశపెట్టి బడుగులకు ఉపాధి కల్పించారని కొనియాడారు. పెన్షన్లు ప్రతి నెల 1 వ తేదీన వాలాంటీర్ల ద్వారా ఇంటింటికి అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు.

ప్రతి కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి అభివృద్ధి కి కృషి చేస్తున్నామని చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల లో 90% హామీలు ఏడాది కాలంలోనే అమలు చేసి సీఎం చరిత్ర సృష్టించారని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలకు అనుగుణంగా పరిపాలన చేస్తూ సీఎం జగన్ గొప్ప సంస్కరణవాది గా, మానవతా వాదిగా నిలుస్తున్నారని కొనియాడారు.

**- జంగా కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు**

రాష్ట్ర బిసి విభాగం అధ్యక్షులు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి జన్మదినాన్ని పురిష్కరించుకొని నగరంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన కు శుభాకాంక్షలు తెలియజేశారు. చిన వాల్తేరు లోని రాష్ట్ర బిసి విభాగం కార్యాలయం లో జంగా జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కృష్ణమూర్తికి దుశ్శాలువ కప్పి పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో నగర అధ్యక్షులు వంశీ కృష్ణ శ్రీనివాస్, కెకె రాజు, కొయ్య ప్రసాద్రెడ్డి, రొంగలి జగన్నాథం, రవిరెడి, అక్కరమాని నిర్మల, కొలా గురువులు, బిసి నాయకులు పక్కి దివాకర్, కె రామన్నపాత్రుడు, కోటాన రాము, సాగిరిక, బొడ్డేటి గంగామహేష్, తుల్లి చంద్రశేఖర్ యాదవ్ తదితరులు ఉన్నారు .



• VIJAYABHANU - Visakhapatnam •
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com